# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 320 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 14-11-2025 పేజీలు : 12 వెల రూ.3/


## ఏపీలో వ్యాక్సిన్ తయారీ యూనిట్...

- కీలక రంగాలపై మంత్రి నారా లోకేశ్ ఫోకస్
- విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు మంత్రి లోకేశ్ కీలక సమావేశాలు
- వ్యాక్సిన్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని భారత్ బయోటెక్‌కు ఆహ్వానం
- మెరైన్ పరికరాల యూనిట్‌పై సాగర్ డిఫెన్స్‌తో చర్చలు
- విశాఖను డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేసిన లోకేశ్
- అన్ని కంపెనీల నుంచి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు సానుకూల స్పందన

2




# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు
- 2047లోగా నంబర్ వన్ ఎనానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం




విశాఖపట్టణం,నవంబర్14


దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు

➤ మిగతా 2వ పేజీలో..

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

- విశాఖలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్న చంద్రబాబు
- సాంకేతికత, విశ్వాసం, సామర్థ్యంపైనే భారత్ దృష్టి సారించిందని గోయల్ వెల్లడి

2




## బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన


- ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్న పవన్
- మోదీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఇది
- సంకేతమన్న సత్యకుమార్

2



## రాహుల్ గాంధీకి 95వ ఓటమి..

- అవార్డులు ఉంటే అన్నీ ఆయనకే దక్కేవి!: బీజేపీ నేత ఎద్దేవా
- రాహుల్ గాంధీ కీలక స్థానాన్ని చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ 95 సార్లు ఓడిందన్న మాలవీయ
- 2004 నుంచి 2025 వరకు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ అనేకసార్లు విఫలమైందన్న మాలవీయ
- ఇందుకు సంబంధించిన మ్యాప్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న మాలవీయ




2

# కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
- విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే
- బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,నవంబర్14 కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం

➤ మిగతా 2వ పేజీలో..





## జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి


హైదరాబాద్,నవంబర్14 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని

➤ మిగతా 2వ పేజీలో..

# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

➤ మొదటి పేజీ తరువాయి

వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ




ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీలో వ్యాక్సిన్ తయారీ యూనిట్...

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం కేంద్రంగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. వ్యాక్సిన్ల తయారీ నుంచి అత్యాధునిక రక్షణ పరికరాలు, పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్ల వరకు కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఉందని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేశామని మంత్రి లోకేశ్ కంపెనీలకు భరోసా ఇచ్చారు.

**రాష్ట్రంలో వ్యాక్సిన్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి: భారత్ బయోటెక్‌కు ఆహ్వానం**

కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషించిన 'కోవాక్సిన్' సృష్టికర్త, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన భారత్ బయోటెక్ సంస్థను ఏపీకి మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా, చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేచస్ ఎల్లాతో ఆయన సమావేశమయ్యారు. రోటావాక్, టైప్‌బార్ టీసీవీ వంటి అనేక వ్యాక్సిన్లను తయారుచేసి 80 దేశాలకు ఎగుమతి చేస్తున్న భారత్ బయోటెక్, రాష్ట్రంలో తమ తయారీ యూనిట్‌ను నెలకొల్పాలని లోకేశ్ కోరారు. రూ.3 వేల కోట్ల వార్షికాదాయంతో దేశంలోని టాప్-3 వ్యాక్సిన్ తయారీ సంస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ బయోటెక్ రాకతో రాష్ట్ర ఫార్మా రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మలేరియా, చికెన్‌గున్యా, జికా వంటి వ్యాధులకు వ్యాక్సిన్ల రూపకల్పనపై పరిశోధనలు చేస్తున్నామని రేచస్ ఎల్లా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని వారు హామీ ఇచ్చారు.

**మెరైన్ టెక్నాలజీకి ఏపీ సరైన గమ్యస్థానం: సాగర్ డిఫెన్స్‌తో లోకేశ్**

మానవ రహిత సముద్ర వ్యవస్థలు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందిన సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. 1,057 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటుకు అన్ని రకాల అనుకూలతలు ఉన్నాయని ఆయన వివరించారు.సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని, మెరైన్ రోబోటిక్స్‌లో తమకు అనేక పేటెంట్లు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, భారత్‌ను మెరైన్ రోబోటిక్స్‌లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఏఐ, ఐఓటీ వంటి నూతన టెక్నాలజీలపై దృష్టి సారించాలని వారికి లోకేశ్ సూచించారు.

**పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్లపై దృష్టి**

పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన 'వారీ' (%ఔూ=జుజు%) సంస్థ ప్రెసిడెంట్ అంకితా జోషి, సీఓఓ శ్యామ్ సుందర్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో 6 ఆపరేటింగ్ పోర్టులు, 6 విమానాశ్రయాలు, 5 వేల కిలోమీటర్లకు పైగా రైల్వే లైన్లతో బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌పై 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్న నేపథ్యంలో, నగరం ఒక డేటా సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్లు, బ్యాటరీ స్టోరేజి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం ద్వారా కేవలం 21 రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన వారీ ప్రతినిధులు, త్వరలోనే శుభవార్త చెబుతామని అన్నారు.

**సుఖ్ భీర్ ఆవ్లాతోనూ మంత్రి లోకేశ్ భేటీ**

ఇదే తరహాలో, ఎస్‌ఏఈఎల్ (%ూూజుూ%) సంస్థ చైర్మన్ సుఖ్ భీర్ ఆవ్లాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఇప్పటికే రాయలసీమలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టిన ఎస్‌ఏఈఎల్, ఇప్పుడు డేటా సెంటర్ హబ్‌గా మారుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. వ్యవసాయ, మున్సిపల్ వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిలో తమకు నైపుణ్యం ఉందని, మౌలిక సదుపాయాల కల్పనలోనూ అపార అనుభవం ఉందని సుఖ్ భీర్ తెలిపారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఆయన కూడా సానుకూలంగా స్పందించారు.

# కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

➤ మొదటి పేజీ తరువాయి

చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు.

కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్

(ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళు లర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో ఢిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్



నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛఠ్ పూజ గొప్ప సంప్రదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్‌పై విశ్వాసం ఉంచినందుకు ప్రజలకు అభినందనలు.

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అపూర్వ విజయాన్ని అందిస్తూ ఇచ్చిన తమ తీర్పుతో 'జంగల్ రాజ్'కు బిహార్‌లో ప్రవేశం లేదనే బోర్డు పెట్టారన్నారు. హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ.. ఇప్పుడు బిహార్ వంటి వరుస ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీపై అచంచలమైన విశ్వాసాన్ని చూపించారని ప్రశంసించారు. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని.. అందుకే వరుస ఎన్నికల్లో భాజపాకు ఓటు వేస్తున్నారన్నారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్ సీటులో భాజపా అభ్యర్థిపై కేవలం 14,532 ఓట్ల తేడాతోనే విజయం సాధించారన్నారు. డబుల్ ఇంజిన్ పాలన, సీఎం నీతీశ్ కుమార్ సుపరిపాలనకు అనుకూలంగా బిహార్ తీర్పు స్పష్టమైన సందేశమని పేర్కొన్నారు. విపక్షాలు విభజన, బుజ్జగింపు రాజకీయాలకు ప్రయత్నించినా.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు ఓటేశారని.. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమకు ఓటు వేసినట్లు తెలిపారు. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛఠ్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక-ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖపట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, దార్శనిక నాయకత్వం, ప్రజాస్వామ్య బలం కారణంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని అన్నారు. వ్యూహాత్మక తీరప్రాంతం, సులభతర వాణిజ్యంలో నిరూపితమైన ట్రాక్ రికార్డుతో ఆంధ్రప్రదేశ్, భారతదేశ తూర్పు తీరంలో ఒక ముఖద్వారంగా (గేట్‌వే) నిలుస్తోందని అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం నుంచి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న ఈ ప్రయాణంలో, దేశ అప్రతిహత వృద్ధిని, శ్రేయస్సు వాగ్దానాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడానికి బలమైన కారణం ఉందని అన్నారు. "మేము డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వాన్ని అందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఒక ప్రాజెక్టుకు కట్టుబడితే, అది తమ ఉమ్మడి లక్ష్యంగా మారుతుందని, దానిని సంకల్పంతో ముందుకు తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారాలు కేవలం విజయవంతం కావడమే కాకుండా, వృద్ధి చెందేలా చూసేందుకు అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని పెట్టుబడిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.

# బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంపై ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలుపుతూ, ఇది ప్రధాని మోదీ నాయకత్వానికి లభించిన మద్దతుగా అభివర్ణించారు.

పవన్ కల్యాణ్ స్పందిస్తూ... బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై మరోసారి తమ విశ్వాసాన్ని చాటారని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రజలు పట్టం కట్టారని, ఈ అపూర్వ తీర్పు దేశం ఎలాంటి పాలన కోరుకుంటోందో స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

మరోవైపు, మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ఫలితాలు దేశ రాజకీయ గతిని సూచిస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు బలమైన మద్దతు ప్రకటించారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే బీహార్‌లోనూ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేశారని ఆయన గుర్తుచేశారు.

# రాహుల్ గాంధీకి 95వ ఓటమి..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. దేశవ్యాప్తంగా జరిగిన పలు ఉప ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. అయితే, తెలంగాణలోని జూబ్లీహిల్స్, రాజస్థాన్‌లోని అంటా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ ఓటమి పాలుకావడమే కాకుండా, కాంగ్రెస్ కేవలం 5 స్థానాలకే పరిమితమైంది.

ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. గత రెండు దశాబ్దాలలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ 95 సార్లు ఓడిపోయారని బీజేపీ నేత అమిత్ మాలవీయ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ కీలక స్థానాన్ని చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాలలో ఆ పార్టీ 95 సార్లు ఓడిపోయినట్లు చూపే మ్యాప్‌ను మాలవీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

2004 నుంచి 2025 వరకు జరిగిన వివిధ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ అనేకమార్లు విఫలమైందని, ఇది రాహుల్ గాంధీకి మరో ఎన్నిక, మరో ఓటమి అని మాలవీయ వ్యాఖ్యానించారు. బీహార్‌లో తాజాగా ఎదురైన ఓటమితో రాహుల్ 95 సార్లు ఓడిన రికార్డును సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ఓటముల్లో అవార్డులు ఉంటే అవన్నీ ఆయనకే దక్కేవని, రాహుల్ గాంధీ వరుస పరాజయాలను చూసి ఓటమి కూడా ఆశ్చర్యపోక తప్పదని ఎద్దేవా చేశారు.

## 16న బంజారా (సుగాలి) ఆత్మీయ కార్తీక వనభోజనం



**-ఐక్యతను చాటేందుకు తరలిరండి: కమిటీ నాయకుల పిలుపు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

బంజారా (సుగాలి) సమాజ ఐక్యతను చాటుతూ, సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టేందుకు ఈ నెల 16వ తేదీన (ఆదివారం) "బంజారా (సుగాలి) ఆత్మీయ కార్తీక వనభోజన మహోత్సవం" అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు బంజారా (సుగాలి) సంస్కృతి నిర్వహణ కమిటీ నాయకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ, ప్రతి గోర్ బంజారా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కర్నూలు నగర సమీపంలోని వెంకయపల్లి, నందికొటూరు రోడ్డులో గల శ్రీనివాస గార్డెన్ (ఎల్లమ్మ గుడి దగ్గర) ఈ కార్యక్రమానికి వేదిక కానుంది. ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

ఈ సందర్భంగా కమిటీ నాయకులు రిటైర్డ్ ఎస్పీ లక్ష్మణ్ నాయక్, ఆర్డీఓ తిప్పే నాయక్, ఎస్ఐ సోమ్లానాయక్, ఏఎస్ఐ బద్దు నాయక్, టీచర్ రాము నాయక్, సేవలాల్ నాయక్, సీమ కృష్ణ రాథోడ్, రంగస్వామి నాయక్, శంకర్ నాయక్, గోబ్రియ నాయక్, చంద్ర నాయక్, అడ్వకేట్ మనోజ్ నాయక్ మాట్లాడారు. జై శ్రీ జగదంబ, ఓం నమః శివాయ, శ్రీ వెంకటేశ్వర స్వామి, హాతీరమ్ బాబాజీ, శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.బంజారా (సుగాలి) బంధు మిత్రుల ఐక్యతను చాటి, సమాజ అభివృద్ధికి, బంధుత్వ బలానికి ఈ కార్యక్రమం వేదికవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. బంజారా(సుగాలి)లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## గ్రంథాలయ వారోత్సవాలుప్రారంభ వేడుకలు...



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**

గడివేముల శాఖ నంద్యాల జిల్లా గడివేముల మండలం గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో గడివేముల సర్పంచ్ రమణమ్మ మాజీ జెడ్పిటిసి. బి. సీతారాం రెడ్డి మరియు (గడవేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రెసిడెంట్) చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి గారు భారతదేశ తొలి ప్రధానమంత్రి నవభారత నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేశం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అని అన్నారు. అక్షరాస్యత సాధిస్తే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుంది అని అన్నారు. గడివేముల సర్పంచ్ రమణమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యాబాండా గారాలని విద్యార్థులు ఔత్సాహికులు వీటిని ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. మాజీ జెడ్పిటిసి సీత రామ్ రెడ్డి, మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు పత్రికలు ఉంటాయని వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా వస్తే పోటీ పరీక్షలకు కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి , పాణ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమణారెడ్డి, గ్రామ అధ్యక్షులు బాల సంజీవరెడ్డి , వెంకట కృష్ణారెడ్డి , రమణారెడ్డి , షఫీ పుల్ల , వంగాల బాల్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు

**నంద్యాల . నవంబరు 14. (పల్లె వెలుగు ):** జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు నంద్యాల మోడల్ ప్రైమరీ పాఠశాల రాయమాల్పురం పాఠశాల హెచ్ఎమ్ లక్ష్మణ్ నాయిక్ ఆధ్వర్యంలో పిల్లల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమ ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు బాగా చదవాలని గురువు,అమ్మ నాన్న చెప్పిన మాట వినాలనీ ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని తెలిపారు.. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, సుజాత, ఓబయ్య,సత్యవతమ్మ లు పాల్గొన్నారు.




# నిలచిపోయిన పాఠశాల నిర్మాణం

**-పంచాయతీలో బడి నిర్వహణ**

**మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 14: విద్యా రంగం అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నప్పటికీ వాటి అమలు తీరులో మాత్రం అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలల అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ వాటిని ఖర్చు చేయడంలో మాత్రం విద్యాశాఖ అధికారుల వైఖరి మాత్రం అంతు పట్టడం లేదు. ఇందుకు ఉదాహరణగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సోమ యాజుల పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ను ఉదాహరణగా పేర్కొనడంలో ఎలాంటి సందేహమే లేదు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దీనితో గత రెండు సంవత్సరాలుగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని పాఠశాలగా మార్చుకొని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధన చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నాడు నేడు పథకం కింద పాఠశాల నిర్మాణానికి గాను లక్షలాది రూపాయలను మంజూరు చేశారు. పాఠశాల నిర్మాణం పిల్లర్స్ వరకే వచ్చి చాలా రోజులు అయిపోయింది. పాఠశాల నిర్మాణానికి



వినియోగించాల్సిన సామాగ్రి తుప్పు పట్టిపోయింది. సిమెంట్ మూటలు గడ్డకట్టుకొని పోయి మూలన పడిపోయి ఎందుకు పనికి రాకుండా పోయాయి. పాఠశాలలో దాదాపు 54 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ బడిలో సరియైన సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలకు మరుగుదొడ్లు లేక బహిర్భూమిని వినియోగించుకుంటూ ఉండటం బాధాకరమైన విషయం. విద్యారంగం అభివృద్ధి విషయంలో పాలుపంచుకోవాలని ప్రత్యేకంగా పాఠశాల విద్యా కమిటీలను నియమించినప్పటికీ ప్రయోజనం శూన్యం. గ్రామపంచాయతీకి సర్పంచ్,ఉపసర్పంచ్ తో పాటు పాఠశాల కమిటీకి చైర్మన్ మహిలలే అయినప్పటికీ పాఠశాల నిర్వహణలో మాత్రం చొరవ చూపడం లేదన్న విమర్శలు కూడా వినవస్తున్నాయి. అప్పుడప్పుడు





తనిఖీలకు వచ్చే విద్యాశాఖ అధికారికి ఈ పాఠశాల దుస్థితి కనపడడం లేదా అంటూ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి చొరవ తీసుకొని విద్యార్థులకు మరుగుదొడ్ల వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఒక విద్యార్థిని.. మూడు పాఠశాలలు.. రికార్డుల గారడీ!

**ఒకే విద్యార్థిని విద్యాభ్యాసంపై పాఠశాలల పొంతనలేని సమాధానాలు..**
**టీసీ తీసుకోకముందే మరో పాఠశాలలో అడ్మిషన్?**
**సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**


**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

ఒక విద్యార్థిని విద్యాభ్యాసం విషయంలో మూడు పాఠశాలలు సమర్పించిన వివరాలు తీవ్ర గందరగోళానికి, అనుమానాలకు తావిస్తున్నాయి. ఒక పాఠశాల నుండి బదిలీ పత్రం (%ఙజ%) పొందిన తేదీకి, మరో పాఠశాలలో అడ్మిషన్ పొందిన తేదీకి ఏమాత్రం పొంతన లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ రికార్డుల గారడీపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని షేక్ పర్వజన అనే సామాజిక కార్యకర్త జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళితే... ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామానికి చెందిన సోమన్న అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం (%=ు×%) ద్వారా కొమ్ము ఆనందమ్మ (%ణ/శీ%. కె. ముకెన్నా) అనే విద్యార్థిని విద్యా వివరాలను కోరారు. దీనికి ఆదోనిలోని సెయింట్ అంథోని పాఠశాల మొదటగా.. సదరు విద్యార్థిని 2004లో 8వ తరగతిలో చేరి, 2007లో 10వ తరగతి విఫలమైనట్లు సమాచారం ఇచ్చింది.

**బట్టబయలైన వైరుధ్యాలు:**

అయితే, తదుపరి పరిశీలనలో అసలు గందరగోళం బయటపడింది. సెయింట్ అంథోని పాఠశాల రికార్డుల ప్రకారమే, ఆనందమ్మ 2002లో 6వ తరగతిలో చేరి, 05-11-2003 (నవంబర్ 5, 2003) నాడు 6వ తరగతి పూర్తి చేసి టీసీ తీసుకున్నట్లు తేలింది.


To MEO office Kosigi
From Carmel Child Labour Bridge School Kosigi
Subject: Response towards child enquiry
Respected Sir,
The Carmel Child Labour Bridge school in Kosigi was operational from 2003 to 2011. One of the students K. Anandhamma studied here for a year, commencing on July 8, 2003.
Yours Faithfully,
(Incharge)
DIRECTOR


కానీ, ఇక్కడే అసలు చిక్కుముడి పడింది. కోసిగిలోని ఆర్.బి.సి. పాఠశాల యాజమాన్యం, అదే విద్యార్థిని తమ పాఠశాలలో 08-07-2003 (జూలై 8, 2003) నాడే 7వ తరగతిలో అడ్మిషన్ పొందినట్లు చూపుతోంది. ఆదోని పాఠశాల నుండి నవంబర్‌లో టీసీ తీసుకున్న విద్యార్థిని, జూలైలోనే (అంటే నాలుగు నెలల ముందే) కోసిగి పాఠశాలలో ఎలా చేరుతుందన్నది అంతుబట్టని ప్రశ్నగా మారింది. ఒక పాఠశాల నుండి అధికారికంగా బయటకు రాకముందే, మరో పాఠశాలలో అడ్మిషన్ ఎలా సాధ్యమైందని పలువురు ప్రశ్నిస్తున్నారు.


**మళ్లీ అడ్మిషన్.. మరో టీసీ:**

ఈ గందరగోళం చాలదన్నట్లు, సెయింట్ అంథోని పాఠశాల రికార్డుల ప్రకారమే సదరు విద్యార్థిని తిరిగి 2004లో 8వ తరగతిలో చేరి, 10వ తరగతి పూర్తి చేశాక 18-12-2015 నాడు మరో టీసీ పొందినట్లు యాజమాన్యం నిర్ధారించింది. ఒకే విద్యార్థినికి రెండు వేర్వేరు అడ్మిషన్ నెంబర్లు, రెండు వేర్వేరు టీసీలు ఉండటం ఈ వ్యవహారంపై అనుమానాలను మరింత పెంచుతోంది.

**విచారణకు డిమాండ్:**

**కోసిగి మండలం పెద్దబొంపల్లి**




HEAD MASTER

**పాఠశాల, కోసిగి %=.దీ.జ% పాఠశాల, మరియు ఆదోని సెయింట్ అంథోని పాఠశాలలు... ఈ మూడు విద్యాసంస్థలు విద్యార్థిని చదువుపై సరైన పద్ధతిలో వివరణ ఇవ్వడంలో విఫలమయ్యాయని సామాజిక కార్యకర్త షేక్ పర్వజన ఆరోపించారు. ఇది కేవలం నిర్లక్ష్యమా లేక అడ్మిషన్ల పేరుతో జరుగుతున్న అక్రమాలకు నిదర్శనమా అని ఆయన ప్రశ్నించారు. ఈ మూడు పాఠశాలల యాజమాన్యాలపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి, రికార్డులను తారుమారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.**

# కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

కార్తీక మాసం సందర్భంగా నంద్యాల ప్రధమ నంది దేవస్థానంలో 24వ రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం, అక్కడకు విచ్చేసినటువంటి భక్తులకు మరియు మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ?కాంట్రాక్టర్ రవి, ఈశ్వర్, ?దీపక్ రెడ్డి,?చలం బాబు తదితరులు పాల్గొన్నారు.





## సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 30 వ సి.ఐ.ఐ పార్టనర్షిప్ సమ్మిట్ లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు...ఈ సందర్భంగా సమ్మిట్ లో పాల్గొన్న పలువురు కేంద్ర మంత్రులు, వ్యాపారవేత్తలతో సమావేశమైన ఎంపీ సమ్మిట్ పై చర్చించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా సిఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు...

## సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను పండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 18వ తేదీ ఆందోళన జయప్రదం చేయండి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణలో కులగన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18న సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు నిర్వహించినట్లు తెలిపారు .విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, చేతివృత్తు దారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్ పాల్గొన్నారు .అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం సమానత్వ సాధన ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళన చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని అన్నారు .కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని , దేశంలో మతోన్మాద పాలన సాగుతుంది అణిచివేత, అంటరానితనం, కుల, మత, విపక్షత, హింస పెట్రేగి పోతున్నాయని తెలిపారు . ఆర్ఎస్ఎస్ సంగుపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందని అన్నారు .

అందుకని ఈనెల 18న సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వాదులు అందరు మద్దతునివ్వాలని పిలుపునిచ్చారు .

## ఉచిత గర్భకోశ వ్యాధి శిబిరం





బండిఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 14 :

రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో శుక్రవారం పశువులకు ఉచిత గర్భకోష వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని లింగ నిర్ధారిత వీర్యము పశుసంవర్ధక శాఖ తరపున అమలు చేస్తున్న వివిధ పథకాలపై పశువుల పెంపకం దారులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 60 పశువులకు గర్భ సంబంధిత వ్యాధులకు సంబంధించి చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వీటితోపాటు కోడి దూడలు గేదెలు జీవాలకు 130 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు పశు వులన్నిటికీ బాహ్య పరాన్న జీవులకు సంబంధించి పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు అనూష,జోష్ణ దేవి, కిషోర్ కుమార్, ప్రత్యూష, చిన్నదేవులాపురం జేవివో సునీల్ కుమార్ తో పాటు ఆహాలు శివశంకర్ రెడ్డి, సతీష్,జయశ్రీ అర్జున్, గ్రామ పెద్దలు నడిపినేని కృష్ణ, గుంద్రాతి రామచంద్రయ్య, అమరుద్,మరియు రైతులు పాల్గొన్నారు.

# భవన క్రమబద్ధీకరణకు సదవకాశం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- బీపీఎస్, ఎల్ఆర్యస్‌లను సమర్థవంతంగా అమలుపరచాలి
- అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని కర్నూలు నగర పరిధిలో పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో సమర్థవంతంగా అమలుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు ప్రజల నుండి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీపీఎస్, ఎల్ఆర్యస్ పథకాలను నిర్మాణదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ కట్టడాలు, అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 23 నాటికి



ఎల్ఆర్ఎస్, మార్చి చివరి వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.బిపిఎస్ పథకానికి 120 రోజుల్లోగా %షుషు.ఎజూం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. జనవరి 1ల 1986 నుండి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు జరిగిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ బీపిఎస్ పథకం వర్తిస్తుందన్నారు. 60 గజాల్లోపు (జీం1) నివాస భవనాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలకు పీనలైజేషన్ రుసుముల్లో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ ఉంటుందని వివరించారు. ఇందుకు యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి



ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫోటోలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్లు అవసరమని చెప్పారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల విషయంలో బిల్ట్అప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, లైసెన్స్ కలిగిన స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలు, వివాదాస్పద యాజమాన్యభూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించిన భవనాలు, తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ వై.వి. రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా కల్పన





- త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి
- ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం
- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వీడియో కాన్ఫరెన్స్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

కర్నూలు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ ఆర్వో, బూత్ ఏజెంట్లు హాజరయ్యారు. ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వీడియో సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ పాల్గొని, 2002 మరియు 2025 సంవత్సరాల ఓటర్ల మ్యాపింగ్, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల ఎస్ఐఆర్ పనితీరుతో సంబంధించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆర్వో విశ్వనాథ్ మాట్లాడుతూ.. 2002 మరియు 2025 ఓటర్ల ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా, తప్పుల్లేకుండా బూత్ స్థాయి యాప్‌లో బీఎల్‌వోలు పూర్తిచేయాలని సూచించారు. ఓటరు కుటుంబ సభ్యుల వివరాల నమోదు (ప్రోజనీ) కూడా బూత్ స్థాయి యాప్‌లో తప్పనిసరిగా చేర్చాలని తెలిపారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో అశ్రద్ధ వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం బీఎల్‌వోలపై చర్యలు తీసుకుంటామని ఆర్వో స్పష్టం చేశారు.కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఉప తహసిల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, బూత్ స్థాయి పర్యవేక్షకులు మరియు బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం





- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- పారిశుద్ధ్య పనులకు కొత్తగా 3,205 డస్ట్‌బిన్‌ల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజారోగ్య పరిరక్షణే నగరపాలక సంస్థ ప్రధాన ధ్యేయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య సేవలను మరింత పటిష్టం చేయడంలో భాగంగా శుక్రవారం పాత బస్టాండ్ ప్రాంతంలో పారిశుద్ధ్య సిబ్బందికి నూతనంగా కొనుగోలు చేసిన డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టం చేయడానికి కొత్త డస్ట్‌బిన్‌ల కొనుగోలు చేపట్టామని, ఇప్పటివరకు 3,205 డస్ట్‌బిన్‌లు అందినట్లు తెలిపారు. ఇవి నగరంలోని ప్రతి మైక్రో ప్యాకేట్‌కు అవసరాన్ని బట్టి ఆరు చొప్పున పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మొత్తం 490 మైక్రో ప్యాకేట్‌ల పరిధిలో పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరచేందుకు సిబ్బందికి పనిముట్లు, అవసరమైన సాధనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు నాణ్యమైన పారిశుద్ధ్య సేవలను అందించేందుకు నగరపాలక కట్టుబడి ఉందని కమిషనర్ ఉద్ఘాటించారు.కార్యక్రమంలో కార్యదర్శి బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి టి. వెంకటేశ్వర శాస్త్రి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**



జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక కిడ్స్ వరల్డ్ నందు ఉదయం 9.00 గంటలకు జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి శ్రీ టి. వెంకటేశ్వర శాస్త్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టి. వెంకటేశ్వర శాస్త్రి మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములను (%ూాజూ%) బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. సహకార సంఘాల కంప్యూటరీకరణ ద్వారా రైతులకు సకాలంలో, మెరుగైన రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సహకార వారోత్సవాలు నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అనంతరం, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (%ణజజదీ%) ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ, బ్యాంకు ద్వారా ప్రజలకు, రైతులకు అందిస్తున్న సేవలు మరియు నూతన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికార్లు పి. ఉమామహేశ్వర రావు, కే. మారుతీప్రసాద్ రెడ్డి, బి. సునీల్ కుమార్, బి.వి. నాగి రెడ్డి, డి. శ్రీధర్ రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీమతి పద్మిని, శ్రీమతి లలిత కుమారి, నారాయణప్ప, బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నూతన గృహా నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోండి..

### ఎంపీడీవో వాసుదేవ గుప్తా..

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**



నంద్యాల జిల్లా గడివేముల ఎంపీడీవో వాసుదేవగుప్త మండల గ్రామ పంచాయతీ నందు నూతన గృహ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వ చేపట్టిన ఆవాస్ ప్లస్ స్కిమ్ కింద ఇల్లు లేని లేని( గృహ గృహములు లేని) నిరుపేదలకు స్థలము ఉండి ఇల్లు లేని వారందరికీ ఈనెల 30వ తేదీ లోపల సంబంధిత గ్రామ సచివాలయమునకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు లేక ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా గృహములు మంజూరు చేయించుకొనుటకు దరఖాస్తులను స్వీకరించుచున్నాము. కనుక గృహము కావలసినటువంటి వారందరూ దరఖాస్తు చేసుకొనవచ్చు వచ్చే నాలుగు సంవత్సరముల ఈ దరఖాస్తులనే పరిగణలోకి తీసుకుంటారు. తదుపరి అప్లికేషన్లు స్వీకరించబడవు కనుక ఈనెల 30 లోపల అందరూ కావలసిన వారందరూ దరఖాస్తు చేసుకొనవలసినదిగా గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్తా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది..

## ప్రజాస్వామ్య నిర్మాత నెహ్రూ: సుధాకర్ బాబు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్య సౌధానికి నెహ్రూ గారే అసలైన నిర్మాత అని కొనియాడారు. దేశ తొలి ప్రధానిగా, ఆయన ప్రవేశపెట్టిన ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లే సామాన్యులు కూడా ప్రజాప్రతినిధులు కాగలుగుతున్నారన్నారు. లేకపోతే భారతదేశం కూడా మరో పాకిస్థాన్ లేదా మయన్మార్ లా తయారై ఉండేదని అభిప్రాయపడ్డారు. ఆయన పుట్టినరోజునే బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, దామోదరం రాధాకృష్ణ, మహేంద్ర నాయుడు, షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దోమ కాటు ఆరోగ్యానికి చేటు: టి. నరసింహా రెడ్డి,

**సబ్ - యూనిట్, ఆఫీసర్,**

**పోరుమామిళ్ల నవంబర్ 14 ( పల్లె వెలుగు)**





ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,టేకూరుపేట,పోరుమామిళ్ల పట్టణము, వార్డు సచివాలయం, 1 మరియు 2, పరిధిలో, వార్డ్ సచివాలయం పరిధిలో ," ఫ్రైడే డ్రైడే " కార్యక్రమం లో పాల్గొని, ఇంటింటి లార్వాల్ మరియు ఫీవర్ సర్వే, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం , ల చేత,టి. నరసింహా రెడ్డి, చేయించడం, జరిగింది. సచివాలయం పరిధిలో,ఉన్నత పాఠ శాల యందు, విద్యార్థిని విద్యార్థులకు, దోమలద్వారా వ్యాపించు, జ్వారాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు, మొదలగు వాటిని గురించి, తెలియచేయడం జరిగింది. గ్రామములో, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, లచే, హౌస్ %శీ% హౌస్ లార్వా, ఫీవర్, చేయించి, ప్రజలకు దోమ కాటు ద్వారా, కలుగు జ్వరాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు, జ్వరం, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కలిగి వుండాలని, టి. నరసింహా రెడ్డి, ప్రజలకు వివరించారు, ప్రతి శుక్రవారం,'ఫ్రైడే డ్రైడే "కా ర్యక్రమాన్ని,సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు కూ డా,అవగాహన కల్పించి, లార్వా లను అదుపు చేసే పద్ధతులను, తెలియ చేయాలని, ప్రజలు కూడా ప్రతి శుక్రవారం, నిల్వ ఉన్న నీటిని ఇంటిలోని అన్ని పాత్రలు, అనగా, ఎయిర్ కూలర్స్, ఫ్రీజ్ లు, డ్రమ్ములు, బానలు, తొట్లు, మొదలగు అన్ని రకాల నీటి నిల్వ లను గుర్తించి, నిల్వ ఉన్న నీటిని పార బోసి, పాత్రలు అన్ని శుభ్రం చేసి నీటిని నింపుకోవాలని, నీటిని నింపుకున్న వాటిపై, మూతలు అమర్చాలని,దోమలనియంత్రణ, ప్రజలందరి భాగస్వామ్యం తోనే అదుపు చేయగలమని, ప్రజలకు సిబ్బందికి తెలియచేయడం జరిగింది,. తదుపరి, బాలికల, వసతి గృహాన్ని సందర్శించి, పిల్లలకు సీజ నల్ వ్యాదులు రాకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు వారి సిబ్బందికి తెలియ చేయడం జరిగింది. సబ్ - యూనిట్, ఆఫీసర్, ప్రజలకు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు, దోమలు, వాటి రకాలు, యే, దోమ యే,టైం లో కుట్టేది, యే దోమ కుట్టితే, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, రకాల జ్వరాలు వచ్చేది, ప్రజలకు, విశ దీకరించడం జరిగింది. ఆశా కార్యకర్తలకు, ఏ ఎన్ ఎం ఎస్ , ఎం పి హెచ్ ఎ , ( ఎం ) ఎం ఎల్ హెచ్ పి , లకు ప్రతి నిత్యం గ్రామాలపై పర్యటన చేసి, ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎవ్వరికి ప్రజలకు, వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా, చూడాలని, ఎటువంటి జ్వరాలు వచ్చిన, ఆలస్యం చేయకుండా, సి.హెచ్.సి , కి పంపాలని, ఈ సీజన్లో, ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తం గా ఉండి, ప్రజలకు సేవాలాందించాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, హెల్త్ అసిస్టెంట్, ఎస్. సత్యనారాయణ, ఏ ఎన్ ఎం , రేష్మ , ఎం ఎల్ హెచ్ పి , భార్గవి,ఆశా, ఆశా కార్యకర్తలు,స్కూల్ ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ స్మరించుకోవడం జరిగింది.

**పోరుమామిళ్ల నవంబర్ 14 (పల్లె వెలుగు )**





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్ .పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారు. మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఆయన 1889 నవంబర్ నెల 14వ తారీఖున తండ్రి మోతిలాల్ నెహ్రూ. తల్లి స్వరూప రాణి. గార్లకు జన్మించడం జరిగింది. భారతదేశపు స్వాతంత్రం కోసం పోరా పోరాటం చేసిన ప్రముఖులలో ఒకరు పండిట్ జవలాల్ నెహ్రూగారు. భారతదేశ నికి 17 సంవత్సరాలు ప్రధానిగా పని చేస్తూ ప్రాణాలు వదిలారు. దేశం కోసం అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని. నేటి బాలురే రేపటి పౌరులని ఆయన అన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతున్నదని. ఆయన తర్వాత కుమార్తె ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారని వారి త్యాగాలను భారత ప్రజలు ఎన్నడు మరువలేరని. నేడు మన భారతదేశంలో అల్లర్లను విధ్వంసాలను . మానవ బాంబులను తయారుచేసి మన దేశాన్ని విచ్ఛిన్నం చేసే దానికి మన పక్కనున్న . పాకిస్తాన్ మొదటి నుండి తీవ్రవాదులను పెంచి పోషిస్తూ మన దేశంలోకి అక్రమంగా పంపడం జరుగుతుంది. పహల్గాం. మరియు. ఢిల్లీలో జరిగిన మరణ హోమం. భారత్లో డాక్టర్లుగా పనిచేస్తూ మానవ బాంబులుగా .తయారై మనుషులను చంపడం. విష ద్రవ్యాన్ని తయారుచేసి వేలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను తీసేదానికి భారీ కుట్ర జరిగిందని దీన్ని వెంటనే ప్రభుత్వం వర్గాలు గుర్తించి విఫలం చేశాయని. దేశంలో భిన్న భాషలు .భిన్న సంస్కృతులు. భిన్న మతాలు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన భారతదేశం అని. మన దేశంలో ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రపంచంలో ఎక్కడా లేవని. ప్రపంచంలోని ముస్లిం దేశాలలో. షియా లు. సునీలు . అని వాళ్లు వాళ్లే ఆధిపత్యం కొరకు. ఏళ్ల తరబడి పోరాటం చేస్తూ లక్షలాదిమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని. నేటి యువత .ఈ దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా. నేను ఈ దేశానికి ఏం చేశాను అని గుర్తుంచుకోవాలని. యువత తప్పుడు మార్గంలో నడవకుండా దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి కోరిక కూడా అదేనని నాగార్జున రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మంచాల అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మంచాల అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి అవినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువతలో మంచి నాయకత్వ గుణాలు ఉన్న అవినాష్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మంచాల విజయ భాస్కర్ రెడ్డి, గుడారవి, సాయి తేజ, హర్షద్, సాయి కుమార్, దీపక్, వెంకటేష్, శ్రీకాంత్, నరేంద్ర, ప్రహర్ష పలువురు పార్టీ నాయకులు, యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:
జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాడిచెర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి నివాళులర్పించి, విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు సంస్థ సెక్రటరీ వి. పెద్దక్క అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, గ్రంథాలయ ప్రముఖులకు నివాళులర్పించారు. పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జేసీ నూరుల్ ఖమర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జీజీహెచ్ ఎమర్జెన్సీలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగాన్ని ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %డి% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవలు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ హాజరు, రిజిస్టర్లు, సమయపాలనను క్షుణ్ణంగా పరిశీలించారు.సమయపాలన పాటించని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బంది, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఈ మేరకు ఆర్ఎంఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. క్యాజువాలిటీలో నిపుణులైన వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డా. పద్మజ, డా. సుబ్రహ్మణ్యం, డా. ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన ఏపీ డి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 14 :



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడి ఇస్మాయిల్ శుక్రవారం మండల పరిధిలో ఉన్న నారాయణపురం నారాయణపురం సంత జూటూరు గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో కంపోస్టు పిట్లు సోక్ పిట్ల పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాయత్రి ఏపీ డి ఇస్మాయిల్, టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఈసీ ఏపీఓ లతో కంపోస్టు పిట్లు, సోక్ పిట్లు,హౌసింగ్ పని దినాలు,ఈ కేవైసీ హా ర్టికల్చర్ మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ డాక్టర్ వసుధ పాల్గొన్నారు.

## బాలల దినోత్సవంతో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

గూడూరు పల్లెవెలుగు నవంబర్ 14



గూడూరు గ్రంథాలయంలో 58 వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కవితా బాయి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి బాలల దినోత్సవం నిర్వహించారు, గ్రంథాలయ అధికారిణి కవిత బాయి మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పుస్తకాలు చదివే అలవాటు ముఖ్యంగా బాల, బాలికల కు అలవాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కవిత బాయి బాల, బాలికలు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరం ఉండాలి







సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :
మత్తుపదార్థాలు, సైబర్ క్రైమ్‌పై ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సెట్కూరు ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం సమాజంలోని కీలక సమస్య అని, ఒత్తిడి వల్ల యువత బానిసలవుతున్నారన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని పిలుపునిచ్చారు.ఎక్సైజ్ సీఐ లలిత మాట్లాడుతూ, మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని, డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన శిక్షలు తప్పవన్నారు. ప్రిన్సిపాల్ రమాదేవి యువత చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వనరుల కేంద్ర ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం

సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 14:
ఆత్మ వారి జిల్లా వనరుల కేంద్రం మండల ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సి బెళగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ సబ్ డివిజన్ ఎడిఏ ఎస్.సాలు రెడ్డి మరియు వై.అర్క పూర్ణ హాజరు అయ్యారు. ఏడిఏ సాలు రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను సస్య రక్షణ పద్ధతులను ఏడిఏ మాట్లాడుతూ మినుము పంటలో సస్యరక్షణ చర్యలు మరియు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మినుము పంట 90రోజుల కాలవ్యవధిలో ఉంటుందని తెలిపారు. అధిక దిగుబడి నిచ్చే రకాలను టి-9 , అంకుర్ విత్తనాలు రైతులు ఎంపిక చేసుకుని అధిక దిగుబడును సాధించాలని తెలిపారు. అదేవిధంగా మినుములో ముఖ్యంగా ఆకుమాడు తెగులు లేదా తలమాడు తెగులు సోకుతుంది అని తెలియజేశారు. మినుములో ఎల్లో మోజాయిక్ వైరస్ తెగులు ఆశిస్తుందని తెలియజేశారు. దీని నివారణకు ఎసిఫేట్ 0.1 గ్రామ్ లేదా ఫిప్రోనిల్ 2 ఎం .ఎల్ లేదా డైమిథియేట్ 2 ఎం ఎల్ పిచికార్ చేసుకోవాలని తెలిపారు. బెట్ట పరిస్థితిలో 19.19.19 లేదా 13.0.45. సూక్ష్మ దాతు ఎరువులను పిచికారి చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా వైరస్ తెగులుకు ఎటువంటి మందు లేదు దానికి నివారణగా తామర పురుగులను నివారించుకోవడం వల్ల అక్కడక్కడ లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కొంతవరకు నియంత్రించవచ్చని ఏడీఏ గారు తెలిపారు. రైతు శిక్షణ కేంద్రం వారు ఆత్మ వారి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ వై.అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు అతీతంగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. దీనివల్ల మొక్కలు ఎండిపోకుండా తెగుళ్లను తట్టుకొని గలవు అని తెలియజేశారు. ప్రస్తుతం రబీ సీజన్లో అత్యధికంగా మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు కావున మొదటగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా అంతర పంటలు మరియు కంచ పంట, ఎర పంటలను వేసుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్నలో ప్రస్తుతం కత్తెర పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఒక లీటర్ నీటికి ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.6 గ్రాముల మరియు స్పైనోసాడ్ 0.3 ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పత్తి సాగు చేస్తున్నటువంటి రైతులు కచ్చితంగా అంతర పంటలు కంది వేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఎకరంనకు పది నుంచి 15 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకొని వాటి ఉధృతిని గమనించి దానిని బట్టి తగిన మందులు అసిస్టామా ప్రైడ్ 0.3 గ్రాములు మరియు తయో మిథ్యాగ్జామ్ 0.5 గ్రాముల లీటర్ నీటికి కలుపుకొనిపిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా వరి పంటను కూడా పరిశీలించారు ఉల్లిలో ఆశించిందని దీని నివారణకు నాటిన పది నుంచి 10 నుంచి 15 రోజుల కాలవ్యవధిలో కార్బో ఫ్యూజిరాన్ 3 జి 10 కేజీల గుళికలను లేదా ఫిప్రోనిల్ 2.0 ఎం ఎల్, లేదా ఫ్లూబెండమైడ్ 48 ఎస్ 0.1 ఎం ఎల్ పిచికారి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం ఆర్ చక్రవర్తి నాయక్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ శిరీష మరియు వ్యవసాయ సిబ్బంది విహెచ్ఏ హనీఫ్ ,ఎంపీఈఓ భాస్కర్, ఈశ్వర్ రైతులు తదితరులు పాల్గొన్నారు





# అభివృద్ధి బాటలో అమరావతి నగర్

లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ.
భూ పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.
35 వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14:
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ అమరావతి నగర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు వేసి వార్డును అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ఆ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు.ఈరోజు న్యూ అమరావతి నగర్ కాలనీలో 11లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డులు మరియు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాలను రోడ్లు డ్రైనేజీలు మరియు త్రాగునీరు అందించే లక్ష్యంగా పెట్టుకుని ముందుకి సాగుతున్నామని గత జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పుల ఊబిలో నుండి ఇప్పుడిప్పుడే బయటపడి రాష్ట్ర అభివృద్ధి వైపు నడుస్తోందని కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు తో మాట్లాడుకుని ఆదోని నియోజకవర్గానికి సాధ్యమైనంత ఎక్కువ నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందామని అంతవరకు ఆదోని లో వైసిపి నాయకులు చెప్పే అబద్ధాలను, తప్పుడు ప్రచారాను నమ్మవద్దని పిలుపునిచ్చారు.

కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ మేము కౌన్సిలర్ గా గెలిచిన తరువాత నిరంతరం ప్రజల్లో మేము ఉంటే తన ఉనికికి కోల్పోతానని భయంతో ఎర్రిస్వామి అనే వ్యక్తి కుతంత్రాలవల్ల మా వార్డు ప్రజలకు దూరంగా ఉండవలసి వచ్చిందని అందుకే మేము కౌన్సిలర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కొంత ఆలస్యం అయ్యిందని ఇప్పటినుండి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి సహాయ సహకారాలతో అమరావతి నగర్ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, మున్సిపల్ కమిషనర్ నజీర్ అహ్మద్,డిఇ రామమూర్తి, ఏఈ భువన చంద్రారెడ్డి,బిజెపి నాయకులు వెల్లాల మధుసూధన్ శర్మ, పరుశురాం, నూర్జహాన్, అశోక్, మరియు పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





## పనులను పరిశీలించిన ఏపీ డి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 14 :



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడి ఇస్మాయిల్ శుక్రవారం మండల పరిధిలో ఉన్న నారాయణపురం నారాయణపురం సంత జూటూరు గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో కంపోస్టు పిట్లు సోక్ పిట్ల పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాయత్రి ఏపీ డి ఇస్మాయిల్, టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఈసీ ఏపీఓ లతో కంపోస్టు పిట్లు, సోక్ ఫిట్లు,హౌసింగ్ పని దినాలు,ఈ కేవైసీ హా ర్టికల్చర్ మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ డాక్టర్ వసుధ పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ లక్షణాలపై అప్రమత్తత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :




కర్నూలు మెడికల్ కాలేజీలో సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖత్ నస్రీన్ మాట్లాడుతూ.. రొమ్ముల ఆకారం, చర్మంలో మార్పులు, గడ్డలు, వాపు, చనుమొనల నుంచి స్రావాలు, నొప్పి వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. సకాలంలో చికిత్స అందిస్తే బాధితుల జీవితకాలాన్ని పొడిగించవచ్చని తెలిపారు. 30 ఏళ్లు పైబడిన వారికి స్క్రీనింగ్ చేసి, మొదటి దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అసంక్రామిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్, తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మధుమేహంపై అవగాహన అవసరం: డీఎంహెచ్ఓ డా. భాస్కర్




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్ఓ డా. భాస్కర్ మాట్లాడుతూ.. ఆధునిక జీవనశైలి, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, ఆహార నియమాలు పాటించకపోవడం వల్లే యుక్తవయసులోనే మధుమేహం బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు షుగర్ వ్యాధిగ్రస్థులు ఉంటున్నారని, దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు. రోజుకు 30 నిమిషాల వ్యాయామం, ఆహార నియంత్రణతో మధుమేహాన్ని అదుపులో ఉంచవచ్చని సూచించారు. కార్యక్రమంలో డా. ఉమా, డా. మహేశ్వరప్రసాద్, డా. రఘు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు-

గడివేముల పల్లె దిన పత్రిక



నంద్యాల జిల్లా, గడివేముల మండలం:- శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు యాజమాన్యం వారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడులు ఘనంగా నిర్వహించారు యాజమాన్యం వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. పిల్లల పట్ల అపారమైన ప్రేమను చూపించిన నెహ్రూను అంతా 'చాచా నెహ్రూ' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. పిల్లలే దేశ భవిష్యత్తుకు నిజమైన నిర్మాతలని ఆయన బలంగా విశ్వసించారు.అని పేర్కొన్నారు తథానతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొన్నారు బాలల దినోత్సవ0 సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రధానం చేశారు అలాగే విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలిపిన ఇమాముల సంఘం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీసుకుంటున్న చిత్తశు ద్ధికి నిదర్శనంగా, ఇమామ్‌లు మరియు మౌజన్‌లకు 12 నెలల గౌరవ వేతనం కోసం రూ. 90 కోట్ల నిధులను విడుదల చేసినందుకు గాను, జిల్లా ఇమాముల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలను తెలియజేశారు.

ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా ఇమాముల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవ అభినందనీయం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఎన్నికల హామీని నెరవేర్చడమే కాకుండా, రాష్ట్రంలో మైనారిటీ వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని నిరూపించారని సంఘం నాయకులు తెలిపారు. రూ. 90 కోట్ల నిధుల విడుదల నిర్ణయం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇమామ్‌లు మరియు మౌజన్‌ల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని. ఈ నిధులు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, ముఖ్యంగా వారి కుటుంబ పోషణకు ఎంతో సహాయపడతాయని వారు పేర్కొన్నారు. "మైనారిటీల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ చాలా మంచిదని అన్నారు. గౌరవ వేతనాల బకాయిలను ఒకేసారి విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఇది రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్న ఆదరణను తెలియజేస్తుందని," సంఘం నాయకులు తెలిపారు . ఈ సంక్షేమ చర్యకు గాను మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషిని కూడా ఇమాముల సంఘం ప్రత్యేకంగా అభినందించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ నాయకత్వానికి, అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా ఇమాముల సంఘం తెలిపారు . రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల గౌరవాన్ని, ఆర్థిక భద్రతను పెంపొందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రకమైనదని వారు కొనియాడారు.

**తెలుగుదేశం పార్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి ఎన్ఎండి ఫరూక్**

మైనార్టీ సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశించిన మేరకు, ఇమాములకు మరియు మోజోన్లకు రూ. 90 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని , ముఖ్యమంత్రిగారి




చొరవతో ఇమాములు, మోజోన్ల ఆర్థిక భద్రత కోసం రూ. 90 కోట్ల నిధులను విడుదల చేయడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నిధులు మైనార్టీ వర్గాల సంక్షేమానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫీజ్ ఖాజీ మహమ్మద్ అంజద్ భాష సిద్ధికి , ముఫ్తీ మహమ్మద్ రఫీ సాహెబ్ , మూలాన ఇబ్రహీం సాహెబ్ , హాజీ ఇలియాజ్ సాహెబ్ , మౌలానా అబ్దుల్ రఫీ , హాఫీజ్ మహమ్మద్ ఆజమ్, హాఫీస్ మహమ్మద్ కాజీ మియా , అలీమ్, హుస్సేన్ , మన్ నూర్ , ఇస్మాయిల్ , జబీబుల్లా మరియు ఇమాములు మరియు మత పెద్దలు ఆలిములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజాదర్బార్

### -ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి.

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14:





ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి క్యాంపు కార్యాలయంలో ప్రజలు, నాయకుల నుండి ఎమ్మెల్యే పార్థసారధి ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిశ్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే ( ప్రజా దర్బార్) నిర్వహిస్తున్నాము. ప్రతి శుక్రవారం ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే ఆదోని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని తెలియజేశారు.అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి,అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా ఆల్ మేవా ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



ఆల్ మేవా ఏపీ, నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యం లో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఆల్ మేవా, ఏపీ , నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యం లో స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల, అబాండం తాండ, సుగాలి మెట్ట, నంద్యాల మండలం నందు విద్యార్థులకు 30 భోజన ప్లేట్లు, మిఠాయి లు పంపిణీ చేశారు. విద్యార్థులకు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ దేశ సేవల గురించి వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ పాషా...రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎస్ ఎండి అబులైస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం, మహమ్మద్ గౌస్ పాల్గొని పేద విద్యార్థుల సంక్షేమమే ఆల్ మేవా లక్ష్యం అని తమ సంస్థ నుండి గతం లో ఈ పాఠశాలలో 40 భోజన ప్లేట్లు పంపిణీ చేశామని ఇప్పుడు విద్యార్థులు పెరగడం తో 30 ప్లేట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి ఆర్ టి యూ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ విజయరావు, పద్మిని, అబ్బాస్ ఖాన్..లు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు ఆల్ మేవా సంస్థ కు ధన్యవాదాలు తెలిపారు..

## ముఖ్యమంత్రి సహాయనిది పేదల ఆరోగ్యానికి గొప్ప వరం



-ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు.

-11 మంది లబ్ధిదారులకు 4, 65,656 రూపాయలు చెక్కులు పంపిణీ.



ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14

శుక్రవారం ఉదయం ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు నివాసంలో 11 మంది లబ్ధిదారులకు 4,65,656 విలువైన చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక గొప్ప వరం. హాస్పిటల్ ఖర్చులు ముఖ్యమంత్రి కి పంపిన వెంటనే రిఫండ్ రూపంలో అందించడం ప్రభుత్వం చిత్తశుద్ధిని చూపిస్తుంది అన్నారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో చాలామందికి లబ్ధిదారులకు ఇచ్చామని అన్నారు ఇంకా ఉన్నాయని త్వరలో వాటిని కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు మరియు బసాపురం రామస్వామి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ, మండల అధ్యక్షుడు శివప్ప, మాభాష, సదుల్లా,శివ, విరుపాక్షి, పీరా, సుబ్బారెడ్డి, షరీఫ్,రియాజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల నరసింహుడు పెన్షన్ కోసం ఎంపీడీవో ఆరా..



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పి.బాల నరసింహుడు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పల్లె వెలుగుతో పాటు, పలు పత్రికలలో ప్రచురితమైంది. శుక్రవారం ఎంపీడీవో మహబూబ్ దౌలా స్పందించారు. బాల నరసింహుడు స్వగృహానికి చేరుకొని అతని జీవన పరిస్థితులు, పెన్షన్ అందకపోవడం కారణాలు పరిగణలోకి తీసుకొని విచారించారు. ఉన్నతాధికారులకు బాల నరసింహుడి విషయాలు పంపించామని, పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.

## సామాన్యులకు వైద్యసేవల బలోపేతం కోసం కృషి.



### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భారతదేశంలో సామాన్యులకు ఆధునిక వైద్య సేవలు బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హౌస్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

శుక్రవారం న్యూఢిల్లీ, పార్లమెంట్ హౌస్ లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో 'భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి %-% నివారణ, నిర్ధారణ, చికిత్స, నిర్వహణ' అనే అంశంపై ముఖ్య సమావేశం జరిగిందన్నారు.. భారతదేశంలో పెరుగుతున్న మూత్రపిండ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి, భారతదేశంలో సి కె డి వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలకు అందుబాటు వైద్య సేవలు, ముందస్తు జాగ్రత్తలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని ఈ సమావేశంలో తీర్మానించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## ఎంజేపీ గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం



పఠాన్ చెరు, నవంబర్ 14 :

పటాన్ చెరు చిన్న కంజర్ల ఉన్న బీసీ గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల ఐనోల్ అల్లాదుర్గ్ ప్రిన్సిపాల్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థుల ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతి, చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని అసిస్టెంట్ సిటీ ప్లానర్గా శిరీష

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14



ఆదోని మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా శిరీష శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న శిరీష పదోన్నతి పై ఆదోని మున్సిపాలిటీకి రావడం జరిగింది. 2011లో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది ప్రొద్దుటూర్, నగిరి, ఎర్రగుంట్ల, కమలాపురం మున్సిపాలిటీలో పనిచేయడం జరిగిందని, పదోన్నతిపై అనంతపురం నుండి ఆదోనికి రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిపిఎస్ స్కీం జీవో విడుదల చేయడం జరిగిందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బిపిఎస్ స్కీం పూర్తి వివరాల కోసం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు.

# సామాన్యులకు వైద్యసేవల బలోపేతం కోసం కృషి.





- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

న్యూఢిల్లీ. నవంబరు 14. (పల్లె వెలుగు ):

సామాన్యులకు ఆధునిక వైద్య సేవలు బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హౌస్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ, పార్లమెంట్ హౌస్ లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో 'భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి %-% నివారణ, నిర్ధారణ, చికిత్స, నిర్వహణ' అనే అంశంపై ముఖ్య సమావేశం జరిగిందన్నారు..

భారతదేశంలో పెరుగుతున్న మూత్రపిండ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి, భారతదేశంలో సికెడి వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలకు అందుబాటు వైద్య సేవలు, ముందస్తు జాగ్రత్తలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని ఈ సమావేశంలో తీర్మానించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి.






### -నంద్యాల ఏఎస్పీ జావళి..

మహానంది, పల్లె వెలుగు

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని నంద్యాల ఏఎస్పీ జావళి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో బాగంగా ఆమె తనిఖీ చేశారు. ముందుగా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పలు రికార్డులు, కేస్ డైరీ ఫైళ్లను పరిశీలించారు. విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా, గ్రామాలను సందర్శిస్తు ఉండాలన్నారు. శాంతి భద్రతలపై, సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# నిజాయితీతో ప్రజాసేవే పవన్ కళ్యాణ్ మహత్తరం :జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య

పోరుమామిళ్ల, న వంబర్ 14 (పల్లె వెలుగు)

గతంలో ఎన్నోసార్లు ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచిన నాయకులు ఉన్నప్పటికీ, దొడ్డి దారిన గెలవడం పెద్ద విషయం కాదని, ప్రజల గౌరవం పొందడం అసలు విజయమని మండల అధ్యక్షుడు లక్ష్మయ్య అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినప్పటికీ, అవమానాలను జీర్ణించుకుని, విలువలతో నిలదొక్కుకుని, నిజాయితీతో ప్రజల కోసం పని చేయడం పవన్ కళ్యాణ్ గారి మహత్తర లక్షణమని పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన ఐదు శాఖల్లోనూ అదే నిబద్ధత, అదే పారదర్శకతతో అవినీతి రహిత పరిపాలన అందిస్తున్నారని, అవినీతి చేసే వారిని ఏ మాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారని లక్ష్మయ్య తెలిపారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే పవన్




కళ్యాణ్ గారు అందరికీ ఆదర్శమని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ గారిపై నిరాధార ఆరోపణలు చేస్తున్న పెదిరెడ్డి రామచంద్ర రెడ్డి, మిథున్ రెడ్డి వంటి అవినీతి సమస్యల్లో ఇరుక్కున్న నేతలకు నైతిక హక్కే లేదని తీవ్రంగా విమర్శించారు. అటవీ భూముల దోపిడీ, లిక్కర్ స్కామ్, భూ కబ్జాలు, ప్రభుత్వ కార్యాలయాల దహనం వంటి కేసుల్లో పేర్లు పొసుకున్న వీరు అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నేతపై మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. పెదిరెడ్డి అక్రమాలు త్వరలో బయటికొస్తాయని, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అలాగే కడప వైసీపీ నేత అంజాద్ భాష కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపై వ్యాఖ్యానించే స్థాయి లేని వ్యక్తి అని లక్ష్మయ్య తీవ్రంగా విమర్శించారు. అవినీతిలో మునిగిపోయిన సురేష్ బాబు, అవినాష్ రెడ్డిలకు ప్రజల డబ్బును దోచుకునే హక్కు మాత్రమే ఉన్నదని, మంచి నాయకుడిపై విమర్శించే అర్హత లేదని ఆయన పేర్కొన్నారు.

జనసేన పార్టీ అవినీతి, అక్రమాలపై పోరాటం కొనసాగుతుందని, ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తామని లక్ష్మయ్య స్పష్టం చేశారు.

# విద్యార్థులకు పుస్తకాలు పెన్ను పెన్సిల్ కిట్లు పంపిణి

### మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్ను పెన్సిల్ కిట్లు పంపిణీ.

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14:

ఆదోని పట్టణం మైనార్టీ కాలనీ నందు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్ను,పెన్సిల్ కిట్లను పంపిణీ చేసిన స్కూలు ఉపాధ్యాయురాలు అనిత, మహిళా సంఘం(ఐద్వా) పట్టణ కార్యదర్శి మక్బూల్ బాను,తదితరులు, అనంతరం విద్యార్థులు, తల్లి దండ్రులను ఉద్దేశించి మహిళా సంఘం పట్టణ కార్యదర్శి మక్బుల్ భాను మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది ఒకరోజు చేసుకునే వేడుక కాదని వారు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేస్తే పిల్లలు స్నేహాలతో, ఆలోచనలతో, మానవత విలువలతో నిండిన కొత్త తరంగా



తయారవుతారని వారు తెలిపారు. విద్య విధానంలో కొన్ని మార్పులు వచ్చిన తర్వాత కొన్ని పాఠశాలల్లో కేవలం మార్కులు, ర్యాంకుల చుట్టూ విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని వారు గుర్తు చేశారు అలాంటి బాలల దినోత్సవ సందర్భంగా అందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండేందుకు స్నేహం పెంచేలా బాలల దినోత్సవం దోహదపడుతుందని వారు అన్నారు.

## ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అభివృద్ధి పనులను సందర్శించిన ఎన్ఎండి ఫయాజ్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో రాజకీయాలు మరియు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఈ రోజు నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బిల్డింగ్ అభివృద్ధి పనుల పురోగతిని ఫయాజ్ క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల నాణ్యత మరియు వేగం గురించి ఆయన నేరుగా బిల్డింగ్ కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్ణీత గడువులోగా, ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. అలాగే పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఫయాజ్ ఆరా తీశారు. భోజనం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న వంటకాల వివరాలు, మరియు పరిశుభ్రత గురించి ఉపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో అధికారులు మరియు ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థినులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని , వీటిని పర్యవేక్షించడం తమ కర్తవ్యమని ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రవి, ఈశ్వర్, దీపక్ రెడ్డి, అలీ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో అంగరంగ వైభవంగా బాలల దినోత్సవము..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక




గడివేముల లోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం చాలా ఘనంగా, అంగరంగ వైభవంగా, పండుగల జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య వరసల కరస్పాండెంట్ రామేశ్వరరావు, ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ గారు రచయిత, కరుణమూర్తి, దేశభక్తుడు, మానవతావాది, బాలలందరికి అత్యంత ప్రియుడై నెహ్రు గా పేరుగాంచారు. నెహ్రూ గారు ఒక గొప్ప వ్యక్తిగా ఎదగడానికి ముఖ్య కారణం తల్లిదండ్రులు. ఆయన తోటి పిల్లలందరూ నెహ్రూ గారిని 'చాచా' నెహ్రూ అని ప్రేమగా పిలిచారు. నెహ్రూ గారు అంత గొప్ప వ్యక్తి కాబట్టి భారత తపాలా శాఖ నవంబర్(14 ) ఈరోజు తపాలా బిళ్ళను విడుదల చేశారు. స్వాతంత్ర్యం సంపాదించిన భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిచేశారు. ఎం.బి.ఎన్. రాఘవేంద్ర రావు మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదిన సందర్భంగా ఈరోజున ఈ బాలల దినోత్సవం జరుపుకుంటాము. చిన్నపిల్లలు కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో ఇష్టం..బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిపిన ఆటల పోటీలు, వ్యాసరచన, ఉపన్యాసములలో గెలిచిన విద్యార్థులందరికీ బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు , పాఠశాల ఏ.ఓ శ్రీ ఎం.బి.ఎన్ రాఘవేంద్ర రావు గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.

రుద్రవరం.పల్లె వెలుగు :



నేడు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూరుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 15-11-2025 వ తేదిన మూడవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 03-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం

03-00 టు 09-00 :- 06-00 గంటలు

మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు రైతులు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలో పొదుపు సంఘాలపై అక్రమ మార్పులు.

**అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంకా వైసీపీ ప్రభుత్వ కాలాన్ని తలపించే విధంగానే కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ ఐక్య సంఘాలు మరియు పొదుపు లక్ష్మి సంఘాల పేరుతో అక్రమ మార్పులకు కొందరు ఎస్ ఇ ఆర్ పి అధికారులు ప్రయత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది.

కానాలపల్లి గ్రామంలో ప్రస్తుతం ఎన్నికై విధులు నిర్వహిస్తున్న గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు వంగళ శివపార్వతిని పక్కనపెట్టి, అలాగే ఎటువంటి అవకతవకలు లేని పొదుపు సంఘాల్లో ఉన్న నాయకులను తొలగిస్తూ%ొ% ప్రతిపక్షానికి అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఏకపక్షంగా నియమించే ప్రయత్నం చేసినట్టు బయటపడింది.

గ్రామ పొదుపు సంఘ సభ్యులతో సమావేశం పెట్టకుండా, నోటీసులు ఇవ్వకుండా, సంబంధిత కమిటీ సభ్యులతో చర్చించకుండా ం

కొత్త గ్రూపులను సృష్టించడం, బ్యాంకులకు అకౌంట్లు మార్చమని లెటర్లు పంపించడం వంటి చర్యలు కొందరు అధికారులు



స్వచ్ఛందంగా చేపట్టినట్లు సమాచారం.

ఈ విషయాన్ని గమనించిన గ్రామాల స్త్రీశక్తి సంఘ మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ని సంప్రదించారు. వారి విన్నపం వెంటనే స్వీకరించిన ఆయన, మహిళలతో కలిసి గోస్పాడు మండల స్త్రీశక్తి భవన్‌కు చేరుకుని అక్కడ ఉన్న అధికారులను నిలదీశారు.

"ప్రజాస్వామ్యంగా ఎన్నికైన కమిటీలను పక్కనపెట్టి, ముందస్తు సమాచారం ఇవ్వకుండా, మీటింగ్ కూడా పెట్టకుండా ఇలాంటి మార్పులు ఎలా చేస్తారు?" అంటూ ఆయన అధికారులను గట్టిగా ప్రశ్నించారు.

అధికారులు ఇచ్చిన అస్పష్టమైన సమాధానాలను బ్రహ్మానంద రెడ్డి ఖండించారు.



"ప్రజల స్వాధీన హక్కులను దెబ్బతీసే ఇలాంటి చర్యలను టీడీపీ ప్రభుత్వం సహించదు అని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నేను ఇక్కడినుంచి వెళ్లను" అని స్పష్టం చేశారు.

కేవలం సంఘాల మార్పులు మాత్రమే కాకుండా, ఒకే కార్యాలయంలో ఒకే పోస్టుకు ఇద్దరు అధికారులు విధులు నిర్వహిస్తున్న వ్యవహారం కూడా బయటపడడంతో గోస్పాడు మండలంలో అధికార యంత్రాంగం పనితీరుపై పెద్ద చర్చ మొదలైంది.

ఈ లోపాలన్నింటినీ వెంటనే సరిచేయాలంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తాను కార్యాలయాన్ని వదిలి వెళ్లబోనని మహిళలకు హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయులు బాధ్యతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలి.

**పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి.**
**ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించండి.**
**డిసెంబర్ 5వ తేదీ నాటికి పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులతో కలిసి పదవ తరగతి ఫలితాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అపార్ ఐడి తదితర అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ ప్రేమనాథ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి వారి భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, ప్రవర్తన, పరిశుభ్రత, సామాజిక నైపుణ్యాల పెంపుదల తదితర అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఉపాధ్యాయుల శ్రద్ధతోనే సాధ్యమవుతాయని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, సహ విద్యార్థులతో ఎలా మెలగాలి, గురువులను గౌరవించడం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అదేవిధంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు నమోదు చేయడం అత్యంత





ముఖ్యమని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం లక్ష్యం ప్రతీ పాఠశాలను పరిశుభ్రమైన ప్రదేశంగా మారుస్తూ పిల్లల్లో పరిశుభ్రత అలవాటు పెంచడమని కలెక్టర్ వివరించారు.

మన పరిసరాలను అపరిశుభ్రం చేస్తే కండక్ట్ రూల్స్ ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రతి పాఠశాలలో శుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, దాని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంచడానికి విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, శిధిలావస్థలో ఉన్న పాఠశాలలను కూల్చి వేతకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంఈఓలను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల భవితవ్యం చాలా కీలకమని వారి చదువు పట్ల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. డిసెంబర్ 5వ తేది నాటికి సిలబస్ పూర్తిచేసి, తర్వాత రివిజన్ పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో టాప్ స్థానం దక్కేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పదవ తరగతి పాస్ శాతం ఎంత లక్ష్యంగా పెట్టుకున్నారు?" కలెక్టర్ అని అడగగా,

ఉపాధ్యాయులు వంద శాతం ఉత్తీర్ణతతో జిల్లా టాప్%-%10లో నిలపడమే మా లక్ష్యమని హామీ ఇచ్చారు. విద్యార్థులు రాణించాలంటే ఉపాధ్యాయులు కూడా తాము నిత్యం నేర్చుకుంటూ, తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ ప్రేరణ నింపారు. మధ్యాహ్న భోజన నాణ్యత, అపార్ %×ణ% పోర్టల్ పని పురోగతి, విద్యార్థుల సమాధానపత్రాల కరెక్షన్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చేనెల జరగనున్న మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్‌కు పూర్తిస్థాయిలో సిద్ధమవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి దశ నుండే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో నేర్పితేనే వారు ధైర్యంగా, బాధ్యతగా ఎదుగుతారని ఆమె అన్నారు.డీఈఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని విద్యావంతునిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ఉన్నతస్థానంలో నిలవాలని, విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతీ పాఠశాలలో సౌకర్యాల మెరుగుదలపై దృష్టిసారించాలని సూచించారు.

## రుణాలు, క్రెడిట్ కార్డ్ మోసాల వంటి సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు పల్లె వెలుగు క్రైమ్

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

ఈ మధ్యకాలంలో కొన్ని మోసపూరిత వ్యక్తులు, బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు , తక్కువ వడ్డీ కి లోన్స్ , క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

ఆన్లైన్ లింక్స్ , ఫోన్లో కాల్స్ లేదా సందేశాల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అడుగుతారన్నారు.

%+ూ% చార్జెస్ వంటి పేర్లతో ముందుగా డబ్బు చెల్లించమని ఒత్తిడి చేస్తారన్నారు.

డబ్బులు చెల్లించిన తర్వాత లోన్ లేదా క్రెడిట్ కార్డ్ ఇవ్వకుండా మోసాలు చేస్తారన్నారు

జిల్లా ఎస్పీ సూచనలు.

అపరిచితులు ఫోన్లో, మెసేజ్ ద్వారా లేదా



ఆన్లైన్ ద్వారా లోన్స్ , క్రెడిట్ కార్డ్స్ ఆఫర్స్ ఇస్తే నమ్మవద్దు

కొన్ని కంపెనీలు ముందుగా ప్రోసెసింగ్ ఫీజు, %+ూ%, సర్వీస్ ఛార్జెస్ పేరుతో డబ్బు అడుగుతుంటే వారిని నిర్భయంగా తిరస్కరించండి

బ్యాంకు వెబ్‌సైట్ లేదా అప్లికేషన్ ద్వారా మాత్రమే లోన్, క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయండి.

ఎప్పుడూ మీ వ్యక్తిగత సమాచారాన్ని (%ూ%, పాస్‌వర్డ్, %ా×చీ%) ఎవరితోనూ పంచుకోకండి.

ఎపికె ఫైల్స్ ఇన్ స్టాల్ చేయొద్దు, అపరిచిత లింక్స్ క్లిక్ చేయొద్దు

ఫిర్యాదు లకు టోల్ ఫ్రీ నంబర్

ఎవరైనా సైబర్ మోసం ఎదుర్కొంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయండి.

అలాగే %షషష.ఛఎవతీఛతీఅఎవ.స్త్రశీజ.అఅ% లో కూడా ఫిర్యాదు నమోదు చేయొచ్చు.

మీ సమాచారం గోప్యంగా ఉంటుంది.

బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ప్రజలకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు.

## దేశానికి నెహ్రూ సేవలు మరువలేనివి



నంద్యాల . నవంబరు 14 . (పల్లె వెలుగు):నంద్యాల..దేశానికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ అభిప్రాయపడ్డారు. నెహ్రూ 136వ జయంతి సందర్భంగా స్థానిక శుక్రవారంనంద్యాల పట్టణం నందమూరి నగర్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయం నందు పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా విద్యార్థుల మధ్యనెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, బాలబాలికలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎరుకల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, నెహ్రూ మంచి పరిపాలనాదక్షుడని ఆగర్భశ్రీమంతుడయినా నిరాడంబరుడని స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపాడని నెహ్రూ మంచి రచయితగా పండితుడుగా చరిత్రకారుడిగా భారతదేశ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని దేశ మొదటి ప్రధాని అయ్యాక దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించాడని నెహ్రూ భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత అయ్యాడని ప్రజాస్వామిక విధానం ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లనే మోడీ లాంటి సాధారణ వ్యక్తులు నేడు ప్రధాని కాగలిగారని ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేననిఈ ఎన్నికల విధానం లేకపోతే భారతదేశం కూడా మరో పాకిస్థాన్ లా, మయన్మార్ లా తయారై ఉండేదని సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూ ఆకాంక్షించారని చేసిన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు,చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ యన్. నాగలక్ష్మి, సిబ్బంది పి.లక్ష్మదేవి, సౌజన్య, కమలబి,వసుందర, మమత రేవతి, ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

**-ప్రధానోపాధ్యాయురాలిగా దుర్గం అమ్ములు**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి నవంబర్ 14**



భారతదేశ మొదటి ప్రాధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సంధర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం, మొట్లపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం పిల్లల ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఆ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న దుర్గం అమ్ములు ప్రధానోపాధ్యాయురాలిగా, ఇతర పిల్లలు ఉపాధ్యాయులుగా చక్కగా ముస్తాబై, చురుకుగా ఆనందంగా బోధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా పాల్కొనే పిల్లలు ఆయా సబ్జెక్టులలో వచ్చే సందేహాలను ఉపాధ్యాయుల సమక్షంలో నివృత్తి చేసుకుంటూ చాలా చక్కగా వారు ఎంచుకున్న పాఠ్యాంశాన్ని నేర్చుకుని పిల్లలకు చాలా చక్కగా బోధించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనను అబ్జర్వేషన్ చేస్తూ, క్లాస్ రూమ్ మేనేజ్ మెంట్, విద్యార్థుల అప్పియరెన్స్, బోధన వివరణ, హోమ్ వర్కు విభాగాలలో పిల్లలను బోధన ప్రగతిని నమోదు చేసి, మంచి ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడారు. మన మొదటి ప్రధాని నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టమని, అందువల్ల మనం ప్రతి సంవత్సరం నవంబర్ 14న ఆయన జయంతి సంధర్భంగా పిల్లల స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయులు బోధనలో పాల్గొనే విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై వచ్చి ఆనందంగా బోధన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు. బోధనలో పాల్కొన్న విద్యార్థులందరికీ అభినందనలు, ఆశీస్సులు తెలియజేశారు. ప్రతి తరగతిలో సమ్మేటివ్ అసెస్ మెంట్ పరీక్షలలో, మరియు ఆటలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పిల్లలకు బ్యాడ్జీలు అందించి పిల్లలను ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ దుర్గం కావ్య, ఉపాధ్యాయులు మహేష్, సురేందర్, శ్రీధర్, సునితా దేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజం

-చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్

- బదిలీపై వెళ్తున్న రైటర్, మహిళా కానిస్టేబుల్ కు శాలువాతో ఘన సత్కారం

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి నవంబర్ 14:**



చేస్తున్న ఉద్యోగంలో బదిలీలు సహజమని..కానీ మనం చేస్తున్న సమాజ సేవలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా రైటర్ గా డ్యూటీ చేసిన మోహన్ వరంగల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ కు మరియు మహిళా కానిస్టేబుల్ గా పనిచేసిన భవాని టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ బదిలీపై వెళుతున్న వారికి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసులు అంటేనే సమాజంలో ప్రజలను రక్షించే భటులని, ఈ క్రమంలో మనం చేస్తున్న వృత్తి కఠినత్వంలో ఉన్న..సమాజానికి మేలు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనం చేస్తున్న ఉద్యోగంలో ప్రజల సేవకుడిగా మన్ననలు పొందడం ఎంతో అదృష్టమని..అలాంటి కోవలోకి బదిలీపై వెళుతున్న రైటర్ మోహన్, మహిళా కానిస్టేబుల్ భవాని వస్తారన్నారు. వారు ఎక్కడ విధులు నిర్వహించిన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆకాంక్షించినట్లు సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీలకు అండగా కూటమి ప్రభుత్వం





మసీదు ఇమామ్లకు మరియు మౌజాన్లకు గౌరవ వేతనం విడుదల.
చెక్కును ఆవిష్కరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.
కర్నూలు జిల్లాకు 14 కోట్ల 36 లక్షల 40 వేల రూపాయలు నిధులు కేటాయింపు.

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాఫ్.**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 14**

ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశానుసరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అధ్యక్షతన మసీదు ఇమామ్ మరియు మౌజిన్ వార్ల గౌరవ వేతనం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 90 కోట్లు విడదల చేసిన శుభాసందర్భంగా కర్నూల్ జిల్లాకు (14,కోట్ల36,లక్షల,40,వేల రూపాయలు)రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ,

రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కె. యం. డి అల్తాఫ్ హుస్సేన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అఫ్సర్ బాషా, జిల్లా ప్రధానకార్యదర్శి ఆరిఫ్ బాషా,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి హన్వాల్ బాషా,సీనియర్ నాయకులు బండి మహాబాషా, మదిరే పీరా,పెద్దటుంబలం అన్వార్, షేక్ అహమద్, సాధిక బేగం, సాదుల్ల, ఖాజీపుర ఇగ్బల్, అమరావతి మొహమ్మద్, ఖాళీడ్, ఆదోని ఇమామ్ మరియు మౌజాన్ ల సంఘం నాయకులు, మరియు తెలుగుదేశం దేశం పార్టీ సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు,పట్టణ టి.డి.పి.

అధ్యక్షులు తిమ్మప్ప,మరియు మండల టి. డి. పి. అధ్యక్షులు శివప్ప తిమ్మప్ప,మరియు ముస్లిమ్స్ పెద్దలు పాల్గానడం జరిగింది.

# పాఠశాలల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ ఉండకూడదు

వలసలను పిల్లల్ని తీసుకువెళ్ళే తల్లిదండ్రులతో మాట్లాడి డ్రాపౌట్స్ కాకుండా చూడాలి
పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించాలి
పాఠశాలల్లో విద్య తో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి విద్యార్థులకు వివరించాలి
విద్యకు సంబంధించిన అన్ని అంశాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి
జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





పాఠశాలల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ ఉండకూడదని, పిల్లల్ని వలసలకు తీసుకువెళ్ళే తల్లిదండ్రులతో మాట్లాడి డ్రాపౌట్స్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యా శాఖాధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మండల విద్యా శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలో తల్లిదండ్రులు విద్యార్థులను కూడా తమతో తీసుకెళ్ళకుండా తలిదండ్రులతో సమావేశాలు ఏర్పాటుచేసి, విద్యార్థులు ఇక్కడే ఉండేలా ఒప్పించాలని విద్యా శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో 76 సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైతే విద్యార్థులను ఇతర హాస్టళ్లలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య తో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించాలని ఉపాధ్యాయులకు చెప్పాలని కలెక్టర్ ఆదేశించారు..జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఇందువల్ల తల్లులు అనారోగ్యం పాలు కావడం, శిశువులుమరణించడం, ఒక్కోసారి తల్లులు కూడా మరణించడం జరుగుతుందని, ఇలాంటి విషయాలన్నీ పిల్లలకు చెప్పడం వల్ల వారు బాల్య వివాహాలు చేసుకోవడానికి నిరాకరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ప్రతి పాఠశాలలో ఒక మహిళ టీచర్ను ఈ అంశానికి సంబంధించి నోడల్ ఆఫీసర్ గా నియమించి, విద్యార్థులకు బాల్య వివాహాలు చేస్తే సమాచారం అందించి, వాటిని ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓను ఆదేశించారు. బాల్యవివాహాలతో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం, హైజీన్ పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు కూడా తెలియజేసి పిల్లలలో మంచి అలవాట్లు వచ్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఈవో లను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని, స్టడీ అవర్స్ లో విద్యార్థులకు స్నాక్స్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. మ్యాథ్స్, ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈరోజు రెండు సబ్జెక్టులలో మంచి పునాదులు వేయడం వల్ల విద్యార్థులు పైకి వస్తారని తెలిపారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పిల్లలకు మంచి రుచి కలిగిన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. తాగునీరు అన్ని స్కూళ్ళలో ఉందాఅని కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని పాఠశాలల్లో తాగునీరు లేదని, ఆర్వో ప్లాంట్స్ పనిచేయడం లేదని, గ్రామం నుండి పైప్ లైన్ వేస్తే బాగుంటుందని, ఎంఈఓ లు కలెక్టర్కు సూచించగా, వెంటనే డిపిఓ ను పిలిపించి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి, విలేజ్ అవుట్ లెట్ నుంచి స్కూల్స్ కు పైప్ లైన్ 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్స్ కు సంబంధించి స్వచ్ఛభారత్ మిషన్ కింద పాఠశాలల్లో 17 కోట్లతో ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు ..దేవనకొండ పాఠశాలలో పెచ్చులూడిపోయిన సంఘటనను ప్రస్తావిస్తూ, పిల్లలకు ప్రమాదాలు జరిగితే ఎలా అంటూ, అలా శిథిలమైన భవనాల్లో తరగతులు నిర్వహించవద్దని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.

కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి క్వాలిఫికేషన్ ఉన్న టీచర్లు ఉన్నారని, విద్యాబోధన కూడా అలాగే ఉండాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా విద్యకు సంబంధించిన అన్ని అంశాల్లో ముందుండాలని, కర్నూలు జిల్లా ఎంఈవోలు ద బెస్ట్ అనిపించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్యార్థులకు విద్యాబోధన అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కడా తక్కువగా ఉండకూడదని, సమాజంలో వారు ఉన్నత స్థానాలు చేరుకునేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో డిఇఓ శామ్యూల్ పాల్, డిప్యూటీ డీఈవోలు రాజేంద్రప్రసాద్, వెంకటరమణారెడ్డి ఎంఈవోలు పాల్గొన్నారు.

## బాలలకు ఉచిత న్యాయ సహాయం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి

**కర్నూలు అబ్జర్వేషన్ హోమ్‌లో బాలల దినోత్సవ వేడుకలు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :కర్నూలు నగరంలోని అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్‌లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి జి. కబర్ధి మాట్లాడుతూ, చట్టంతో వివాదించబడిన బాలలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లీగల్ సర్వీసెస్ యాక్ట్ 1987 ద్వారా పిల్లలందరూ ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులని స్పష్టం చేశారు. వారికి సంబంధించిన చట్టాలు, హక్కులు మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరంగా తెలియజేశారు.

అనంతరం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, జెజెబి జడ్జి అపర్ణ మరియు ఇతర సభ్యులు కలిసి బాలుర హోమ్‌కు ఎలక్ట్రిక్ గీజర్, భోజనానికి ప్లేట్లు, గ్లాసులను విరాళంగా అందజేశారు. అలాగే, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరి అబ్జర్వేషన్ హోమ్‌కు 12 కుర్చీలను డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో జువైనల్ జస్టిస్ బోర్డు జడ్జి అపర్ణ, సభ్యులు సునీత, మాధవి, డీపీఓ దివాకర్, సిడబ్ల్యుసి చైర్మన్ జుబేదాబేగం మరియు సభ్యులు, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరి, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నా వంతు కృషి : సిఐ శేషయ్య

## కార్యాలయానికి సీసీ కెమెరా విరాళం.. త్వరలో పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామన్న అధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ప్రెస్ క్లబ్ కార్యాలయానికి కర్నూల్ మూడవ పట్టణ సిఐ శేషయ్య శుక్రవారం సీసీ కెమెరాను విరాళంగా అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఆహ్వానం మేరకు కార్యాలయానికి విచ్చేసిన ఆయన, ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రెస్ క్లబ్‌కు స్వచ్ఛందంగా సీసీ కెమెరా అందించడం అభినందనీయమని అధ్యక్షుడు గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శేషయ్య కార్యాలయ ఆవరణను పరిశీలించి, ప్రహరీ గోడ లేకపోవడం, ఇంకా కొన్ని సదుపాయాల కొరతను గమనించారు. భవిష్యత్తులో తనవంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రజా గళాన్ని వినిపించేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయులకు ఒక ప్రెస్ క్లబ్ ఉండాలన్న అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా దృఢ సంకల్పాన్ని ఆయన అభినందించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, కర్నూలులో ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసిన గత కలెక్టర్లు రంజిత్ భాషా వారికి, వీర పాండ్యన్ వారికి తాము ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. కార్యాలయం అభివృద్ధికి, సదుపాయాలు కల్పించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం



ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో అన్ని హంగులతో కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పెద్దయ్య, కరణ్, సత్యనారాయణ, వర ప్రసాద్, సుజాత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై వేణుగోపాల్ రాజు

సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 14



సి బెళగల్ మండలంలో ఎస్సై వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారంవాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు రోడ్డు భద్రతను కాపాడేందుకు, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు చేపట్టారు. వాహన దారులకు సరైన పత్రాలు ఉన్నాయా,హెల్మెట్ ధరించారా లేదా అనే విషయాలపై వాహనాల తనిఖీ చేపట్టారు మరిముఖ్యంగా వాహనాలు వేగంగా నడపడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉంటారని అందుకు నెమ్మదిగా ఆటోలలో నడపాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు ఈ తనిఖీల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్ఫేర్ హాస్టళ్లలో ఉచిత కంటి వైద్య శిబిరం

## బాలల హక్కులపై అవగాహన అవసరం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ బిసి, ఎస్సి వెల్ఫేర్ హాస్టళ్లలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో, లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, కంటి డాక్టర్ కే. స్వాతి సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్జి కబర్ధి మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూ బాల్యం, విద్యాభ్యాసం, దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. విద్యా హక్కు చట్టం, బాలల హక్కులతో పాటు పేదరికం, నిరక్షరాస్యత, బాల కార్మిక సమస్య, అక్రమ రవాణా వంటి అంశాలపై విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పించారు.అనంతరం దృష్టిలోపం గల పిల్లలకు ఉచిత కంటి అద్దాలు, మందులను జడ్జి చేతుల మీదుగా అందజేశారు. వ్యాస రచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, డీసిపిఓ శారద, కంటి డాక్టర్ కే. స్వాతి, లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, ఎస్సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మద్దిలేటి, మూడవ పట్టణ సీఐ శేషయ్య, హాస్టల్స్ వార్డెన్స్ రజని, శైలజ, సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలాజీ కల్యాణ్ మండపంలో ఘనంగా గణపతి హెూమం

నంద్యాల . నవంబరు 14 . (పల్లె వెలుగు ):



నంద్యాల కసెట్టి బాలాజీ కల్యాణ్ మండపంలో శుక్రవారం మహా సంకల్పం,అగ్ని ప్రార్థన సంస్కారం,గణపతి హెూమం, పర్యాయము, రుద్రాహెూమం, పావమాన హెూమం, కార్యసిద్ధి ఆంజనేయ స్వామి హెూమం, నక్షత్రం హెూమం,నవగ్రహ శాంతి హెూమం, ప్రపంచశాంతి హెూమం ఘనంగా నిర్వహించారు.మహా పూర్ణహుతి జరిగిన తదుపరి కళష ఉద్వాసన వేద ఆశీర్వదం తదుపరి 200 మందికి బ్రాహ్మణ భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలన్నీ దేవస్థానం అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో నిర్వహించబడినది.ఈ హెూమం లో కౌన్సిలర్ ఖండే శ్యామసుందర్ లాల్ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీనివాస్,కోశాధికారి దుద్దెల సురేష్ బాబుఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన అవసరం

**–డాక్టర్. ఎ అరుణ కుమారి**
**ఎంబీబీఎస్ డి జి ఓ ఎఫ్ఏజీఈ**
**ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ గోల్డ్ మెడల్**
**నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నంద్యాల**

నంద్యాల . నవంబరు 14 . (పల్లె వెలుగు ):



నవంబర్ 14న మనము ప్రపంచ మధుమేహ దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ ఈ రోజున ప్రపంచ మధుమేహ దినోత్సవం గా గుర్తించాయి. మధుమేహంపై అవగాహన ,నివారణ ,నిర్వహణ, చికిత్స దీని యొక్క ముఖ్య ఉద్దేశము . జీవనశైలిలో మార్పులు ఊబకాయం వలన ఈ మధ్యకాలంలో 15 నుంచి 30 సంవత్సరాలు ఉన్న యువతీ యువకుల్లో ఈ మధుమేహం వ్యాప్తి అనేది వేగంగా ఉంది.వ్యాయామం చేయడం, బరువును నియంత్రించుకోవడం వలన మధుమేహాన్ని నివారించవచ్చు. క్రమం తప్పకుండా మందులు వాడడం, నిరంతర పర్యవేక్షణ ముఖ్యమైనవి .కీలక అవయవాల్ని సంరక్షించుకోవాలి.ఆడవారిలో హార్మోన్ల అసమతుల్యత ,క్రమరహిత ఋతుచక్రాలు ,అండాశయాల ముందస్తు వృద్ధాప్యం ,గర్భాశయ పొర పై ప్రభావం వలన వంధ్యత్వం తో ఇబ్బంది పడతారు.గర్భధారణలో సమస్యలు అనగా గర్భస్రావం ,జనన లోపాలు ఉంటాయి.మగవారిలో శుక్రకణాల నాణ్యత తగ్గుతుంది .అంతేకాకుండా అంగస్తంభనలో లోపాలు, స్కలన ఇబ్బందులు ఉండవచ్చు .హార్మోన్ల అసమతుల్యత వలన వీర్యకణాలు బలహీనమైన చల్లశీలతో ఉంటాయి. ఆక్సీకరణ చర్య వలన శుక్రకణాలు బలహీనపడతాయి దీనివలన మగవారు వంధ్యత్వంతో ఇబ్బంది పడతారు.

# ఆంజనేయ స్వామి దుస్తులు పంపిణీ





నంద్యాల . నవంబరు 14 . (పల్లె వెలుగు ):

చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బయటి పేట, అరుణతి నగర్ కు ( హరిజనవాడ ) చెందిన గణమద్దిలేటి, భూదేవి లకు భవాని ,ఆంజనేయ స్వామి దుస్తులు పంపిణీ చేశారు. దాతలు నరసింహులు ( సీనియర్ రిపోర్టర్ ) శ్రీనివాసులు స్వామి ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ త్వరలో భవాని పూజా కార్యక్రమం ఉందని తెలిపారు.

# బీహార్ లో ఎన్ డి ఏ కూటమి విజయం.. సంబరాల్లో బిజెపి నాయకులు .

వెల్దండ నవంబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక:



బీహార్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించినందున వెల్దండ మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు బాణసంచా కాల్చి, స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అలాగే మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మాజీ ఎంపిటిసి పబ్బు చక్రవర్తి గౌడ్, దుగ్గపురం యాదయ్య పులి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్నం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ డబ్బులు ఇంజన్ సర్కార్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరుమిద్దె యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జూలూరు బాలస్వామి, గుద్దేటి రామస్వామి, మోహన్ రెడ్డి, రమేష్, వజ్ర లింగం, కానుగుల రవి, కాసోజు పాండు చారి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులకు అండగా న్యాయ సేవా సంస్థ

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బాధితులతో మాట్లాడిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు సమీపంలోని చిన్న టేకూరు వద్ద శుక్రవారం జరిగిన ఘోర బస్సు దుర్ఘటన బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలిచింది.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ధి సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బాధితులు, వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. న్యాయ సంబంధమైన సలహాలు, ఉచిత న్యాయ సహాయం, నష్టపరిహారం మరియు ఇతర సమస్యల పరిష్కారం గురించి వారికి వివరించారు.

బాధితులకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి వారి సమస్యను తెలుపుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మహానంది క్షేత్రంలో 18న లక్ష బిల్వార్చన.





మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 18న లక్ష బిల్వార్చన 19న లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని,మాస శివరాత్రి రోజున లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తామని, 19న లక్ష కుంకుమార్చన నిర్వహించి, అదే రోజు సాయంకాలం లోకకళ్యాణార్థంకై స్వామివారి శాంతి కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు దాతలు నంద్యాల రామకృష్ణ విద్యాసంస్థల అధినేతలైన డాక్టర్ గడ్డం రామకృష్ణారెడ్డి, విజయకుమారి ల సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం

మహానంది,పల్లె వెలుగు



మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# తక్షశిల హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

వెల్దండ నవంబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక:






భారతదేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకుని వెల్దండ మండల కేంద్రంలోని తక్షశిల హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తక్షశిల హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ నాయర్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని, భారతదేశ మొట్టమొదటి మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలలను సమాజానికి వెలుగు చూపే దీపాలని, వారి ప్రతిభ ,సృజనాత్మకత దేశ అభివృద్ధికి పునాదులను చాటిచెప్పిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి పిల్లలపై ఉన్న ప్రేమ ప్రగతిశీల ఆలోచనలు మనందరికీ స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్ నాయర్ , ఉపాధ్యాయులు శేఖర్, మల్లేష్, శ్రీదేవి, దివ్య, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చదనం, పర్యావరణం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురండి !

**– ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి**

పోరుమామిళ్ల, నవంబర్ 14( పల్లె వెలుగు)



పచ్చదనం, పర్యావరణం, పరిశుభ్రత పట్ల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎంపీడీవో ఉపేంద్రా రెడ్డి కోరారు. ఎల్ఎస్డిజి లో భాగంగా 5 వ థీమ్ ప్రకారము పచ్చదనం, పర్యావరణం, పరిశుభ్రత పట్ల శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్లో వివోఏలకు, ఎస్ హెచ్ జి సభ్యులకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ శిక్షణలో తెలుసుకున్న విషయాలను గ్రామాలకు వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యవంతుల్ని చేయాలని, పర్యావరణం పరిరక్షించబడేలా, గ్రామాలు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేలా అందరూ తమ వంతు బాధ్యతగా గట్టిగా కృషి చేయాలని అన్నారు. శిక్షణలో పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో బాటు డిప్యూటీ ఎంపీడీవో, పంచాయితీ కార్యదర్శులు, ఎంఓటి ఓబులేసు, వివోఏలు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినయ విధేయత తో కూడిన విద్య అవసరం.

పాణ్యం నవంబర్ 14 పల్లె వెలుగు:



విద్యార్థి జీవితంలో వినయ విధేయతల తో కూడిన విద్య ఎంతైనా అవసరమని విజయానికేతన్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు పలు సందేశాలు ఇచ్చారు. అలాగే విజయానికేతన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధూపాటి మురళీధర చౌదరి మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రమశిక్షణతో కూడిన చదువు అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలు పొందవచ్చునని అన్నారు. బాల్యం జీవితంలో మరపురాని జ్ఞాపకం అని ఆ బాల్యాన్ని చక్కటి అలవాట్లతో నింపుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. నెహ్రూ గారికి చిన్న పిల్లలంటే ఎందుకు ఇష్టమో విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ మురారి వేణుగోపాల్, కోఆర్డినేటర్ బ్రహ్మం, హాస్టల్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీశైలంలో మొదటిసారిగా కోటి దీపోత్సవం











కోటి దీపోత్సవం లో పాల్గొన్న శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,టిడిపి ఇన్చార్జి యుగంధర్ రెడ్డి భారీ ఎత్తు పాల్గొన్న భక్తులు





**పల్లె వెలుగు శ్రీశైలం...**
నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో మొట్టమొదటిసారిగా కోటి దీపోత్సవం నిర్వహించారు శ్రీశైలం మహా క్షేత్రంలో కోటిదీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ అధికారులు ఆలయ ప్రధాన మాడవీధి నుండి నంది మండపం వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆలయం ముందు 45 అడుగుల భారీ కైలాసం సెట్టింగ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాయంత్రం 6.30 గంటలకు కైలాసం వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం,దశవిధ హారతులను సమర్పించారు గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు భక్తులు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించరు.భక్తులకు ప్రమిదలు,పూజా సామాగ్రిని ఉచితంగా దేవస్థాన అధికారులు ఏర్పాటు చేయగా భక్తులు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కార్తీక దీపాలను వెలిగించారు.అధ్యంతం ఆధ్యాత్మిక భావనతో సాగిన కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధం చేసింది కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు,శ్రీశైలం మండల టిడిపి ఇన్చార్జ్ యుగంధర్ రెడ్డి, అర్చకులు,అధికారులు,పాలక మండలి సభ్యులు,స్థానిక ప్రజా మరియు రాజకీయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# జగన్ 17 మెడికల్ కాలేజీలు తెస్తే.. బాబు ప్రైవేట్ పరం చేస్తారా?

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్ఆర్సిపి 'రచ్చబండ'.. కూటమి ప్రభుత్వంపై కాటసాని రాంభూపాల్ రెడ్డి ఫైర్







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైఎస్ఆర్సిపి పోరాటాన్ని ఉధృతం చేసింది. ఇందులో భాగంగా 'రచ్చబండ – కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని పాణ్యం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. శుక్రవారం కల్లూరు మండలం సల్కాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సంతకాలు సేకరించిన ఆయన, కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పేదవాడు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతో 'నాడు-నేడు' కింద ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిది" అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమని మండిపడ్డారు.

రైతుల గురించి మాట్లాడుతూ, "జగన్ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్క రూపాయి కట్టకుండానే పంట నష్టం జరిగితే నేరుగా అకౌంట్లో ఇన్సూరెన్స్ వేసిన ఘనత జగన్‌ది. కానీ తెలుగుదేశం ప్రభుత్వంలో యూరియా కోసం రోడ్ల మీద నిలబడిన పరిస్థితి, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రోడ్ల మీద పోసిన దుస్థితి ఈ ప్రభుత్వంలో చూస్తున్నాం," అని తీవ్రంగా విమర్శించారు. ఎలక్షన్ల ముందు సూపర్ సిక్స్ అంటూ వాగ్దానాలు చేశారని, "ధైర్యం ఉంటే తెలుగుదేశం నాయకులు ఇప్పుడు రైతుల ముందుకు వచ్చి మాట్లాడాలి" అని సవాల్ విసిరారు.

ఆనాడు ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డితో మాట్లాడి సల్కాపురం గ్రామానికి కోటి ఐదు లక్షలతో త్రాగునీటి సమస్యను పరిష్కరించింది తామేనని గుర్తు చేశారు. వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పాణ్యం నియోజకవర్గంలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం, కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో సల్కాపురం గ్రామానికి చెందిన పలు తెలుగుదేశం పార్టీ కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలకు సిబ్బంది తప్పనిసరి.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణంలో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పరిశుభ్రత%-%ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు రేపు విస్తృతంగా జరగనున్నాయిని నంద్యాల మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహిక పరిశుభ్రతపై అవగాహన పెంపు కోసం మున్సిపల్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.పట్టణంలోని పలు కాలనీలలో శుభ్రత, చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంగా ఉండే పద్ధతులు, స్వచ్ఛంగా ఉండే అలవాట్లు, వ్యాధుల నివారణలో పరిశుభ్రత ప్రాముఖ్యత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటయ్యాయిని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణ, నీటిమలిన్యం తగ్గింపు, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన వంటి విషయాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు , సిబ్బందిని ఆదేశించారు.ఉదయం 9 గంటలకు నూనెపల్లి హరిజనవాడ (21వ వార్డు) మంచినీళ్ల బావి వద్ద మలమూత్ర విసర్జన రహిత ప్రాంతం%-%ఓడీఎఫ్ అవగాహన, చేతులు కడుక్కోవడం%-%శుభ్రత అలవాట్లు పై ప్రదర్శనలు, చైతన్య ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి 21, 23, 25, 29 వార్డుల సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు.అలాగే నందమూరి నగర్ వెల్లు వంతెన వద్ద జరుగుతున్న పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛ పర్యావరణం, మురుగు సమస్యలు, చెత్త అమరిక, వరద నీటి ప్రవాహం అడ్డంకులు నివారణ వంటి విషయాలపై ప్రజలకు సూచనలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి 37, 38 వార్డుల సచివాలయ సిబ్బంది హాజరు కావాలని ఆదేశించారు.మిగతా సచివాలయాల సిబ్బంది తమ తమ వార్డు కౌన్సిలర్లను ఆహ్వానించి, వారి ఆధ్వర్యంలో తమ వార్డు పరిధిలో పరిశుభ్రత%-%ఓడీఎఫ్ అవగాహన కార్యక్రమాలు, చెత్త తొలగింపు, ప్రజలతో చర్చలు, శుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా పట్టణం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అధికారులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యంగా జీవించాలంటే వ్యాయామం అవసరం:

## లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి,

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
ప్రపంచ డయాబెడిస్ దినోత్సవం సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే శారీరక శ్రమ, వ్యాయామం అవసరమని లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు డయాబెటిక్ వ్యాధి విస్తరిస్తున్నదన్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార చెలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార అలవాట్లను మార్చుకోవడంతోపాటు ప్రతినిత్యం వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు 6 నుండి 8 గంటలపాటు నిద్రవసరమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి డయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లయన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ లో 45 మందికి ఉచితంగా పరీక్షలు లయన్ సంపత్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్, ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, డయాబెటిక్ క్యాం చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్ , మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు,రీజియన్ కార్యదర్శి తలసానివెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ శివరాం, కల్వకుర్తి క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, నరసింహారెడ్డి ,కల్వ మనోహర్, చంద్రశేఖర్, గుబ్బ కిషన్ ,శివ జగదీశ్వర్ , మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,మయూరి వేణు గోవింద శ్రీనివాస్, బీచని బాలకృష్ణ ,శ్రీనివాస్, కంది ప్రవీణ్ ,పాపిశెట్టి శ్రీనివాస్, రవి గౌడ్,జూలూరు వీరేష్, దారమోని గణేష్ గంధే రవి, శ్రీనివాసరెడ్డి, కొరివి వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు, లైన్స్ క్లబ్ కల్వకుర్తి, ఆమనగల్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని అమలు చేయాలనీ అలంపూర్ నుండి అసెంబ్లీ వరకు పాద యాత్ర



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని అమలు చేయాలనీ అలంపూర్ నుండి అసెంబ్లీ వరకు పాద యాత్రలో భాగంగా బూత్పూర్ సమావేశంలో తేదీ 14-11-2025 రోజు న్యాయవాదులకి సంఘీ భావంగా పాద యాత్రలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేస్తూ శీతకాల అసెంబ్లీ సమావేశం లో బిల్లు పెట్టాలని ప్రభుత్వం ని కోరడం జరిగింది ఇందులో 3 ముగ్గురు ఎమ్మెల్యే లు దేవరకద్ర జి.మధు సుధన్ రెడ్డి,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ పాల్గొని న్యాయవాదుల హక్కుల కోసమై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని త్వరలోనే అసెంబ్లీ లో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతామని హామీ ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా ముఖ్య మంత్రి గారిని కల్పించి మీకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఇందులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లు న్యాయ వాదులు వివిధ పార్టీ ల లీగల్ సెల్ చైర్మన్ లుకలిసి పాల్గొని సంఘీబావం తెలియజేశారు.

# అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారులు, వాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన






**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
ఎస్పీ ఆదేశాల మేరకు అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ నైట్ పెట్రోలింగ్ అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారులు, లాడ్జీలు, ప్రజా స్థలాల్లో భద్రతా పరిస్థితు లను సమీక్షించారుపెట్రోలింగ్ లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చిన డీఎస్పీ
రాత్రి పహారాలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు దొంగతనాలు, చోరీలు, అసాంఘిక కార్యకలాపాలకు కట్టడి చర్యలుప్రజల భద్రతకు నిరంతర నైట్ పెట్రోలింగ్ కొనసాగింపు పోలీస్ శాఖ చర్యలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు.

# ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

## -హాజరైన పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
అఖిలభారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని కల్వకుర్తిలోని పిఏసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వడంతో పాటు, రైతులకు సబ్సిడీతో కూడిన ఎరువులను కూడా పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్స్ పుల్లారెడ్డి. రాము నాయక్. వెంకటయ్య. కృష్ణ గౌడ్. సీఈఓ వెంకట్ రెడ్డి. కార్యాలయ సిబ్బంది. రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పాత కలెక్టరేట్లో నీటి కష్టాలు

## పాత కలెక్టరేట్ కు జర దేకో??



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
నాగర్కర్నూల్ పట్టణం లోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో కొద్ది రోజులుగా నీటిసరఫరా నిలిచిపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా మహిళా ఉద్యోగులు కాలకృత్యాల కోసం ఆర్టీసీ బస్టాండ్లోని సులభ్ టాయిలెట్ను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ప్రస్తుత అదనపు కలెక్టర్ (జడ్పీ సీఈఓ) దేవ సహాయం తక్షణమే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు...

## బాలల నేస్తం...చాచా నెహ్రూ
## ప్రతిభా చాటిన విద్యార్థులకు మెడల్స్, సరిఫికెట్ల ప్రదానం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్14 (పల్లె వెలుగు) :**
మండల కేంద్రం తో పాటు మండల పరిధిలో ని అన్ని ప్రభుత్వ, ప్రవైట్ పాఠశాల లో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా
నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని జూనియర్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర మండలం లక్ష్మి పల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం మురళీధర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, వక్తృత్వ తదితర అంశాలపై
నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వరుసగా ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను, మెడల్స్ , సరిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ బాలల నేస్తం చాచా నెహ్రూ అని అన్నారు. నేటి బాలలే రేపటి నిజమైన శక్తి రూపాలని అన్నారు. పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ప్రేమ అని అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచే వారని అన్నారు. ఆయన జన్మ దినం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకోవడం గర్వించ దగ్గ విషయమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం కె.మురళీధర్, ఉపాధ్యాయులు ఆశ్ర ఖాద్రి, విజయలక్ష్మి, సుజాత, మదన్ మోహన్ వెంకట్రాములు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com